*Issued*— 24-3-1955

# ANDHRA LEGISLATIVE ASSEMBLY DEBATES

# OFFICIAL REPORT

## WEDNESDAY, 12th MAY 1954

## VOLUME VII — No. 3

*CONTENTS*


| | | |
|---|---|---|
| I | Questions and Answers | 158—192 |
| II | Prohibition Enquiry Committee Report | 192—195 |
| III | Adjournment Motions re | |
| | (1) Closure of schools in Vizagapatam District | 195—197 |
| | (2) Communists beating of student in Masulipatam meeting | 197—200 |
| | (3) Beedi workers' strike in Nellore town | 200 |
| | (4) French Government's repressive attitude towards Indian people in Yanam | 200—201 |
| | (5) Notice under Section 30 of the Police Act | 201—203 |
| | (6) Legislation to protect slum dwellers | 203 |
| | (7) Misbehaviour of Tahsildar, Venkatagiri | 204 |
| | (8) Fire accident in Polavaram village | 204 |
| | (9) Removal of statue of Sri N G Ranga from the Guntur District Board premises | 204—205 |
| IV | Government Motions: Election of a member to the State Library Committee | 205—206 |
| V | Government Bills: Sri Venkateswara University Bill, 1954 | 206—252 |


PRINTED BY SREE PANDURANGA PRESS, ELURU
FOR THE SUPERINTENDENT
ANDHRA GOVERNMENT PRESS
KURNOOL

1955

PRICE, 6 annas

# ANDHRA LEGISLATIVE ASSEMBLY

**Wednesday, the 12th May 1954**

The House met in the T. L N Sabha Hall, University Campus, Waltair, at nine of the clock, Mr. Speaker (The hon Sri N. Venkatramaiya) in the Chair

## QUESTIONS AND ANSWERS

### STARRED QUESTIONS

*Point of order re Portfolios of Ministers*

Sri K. RAJAGOPALA RAO —On a point of order, Sir, అయ్యా, Minister for Planning ఎవరో మాకు స్పష్టమైన అభిప్రాయము లేకుండా ఉన్నది. ఈ portfolio ను ముఖ్య మంత్రి గారు తీసుకొన్నట్లు పత్రికలలో పడింది అందు చేత ఆ శాఖ ఎవరి చేతులో వుందో తెలియు జేయాలని కోరుతున్నాను.

Mr. SPEAKER —Is it a point of order?

The Hon. Sri D. SANJIVAYYA :—Mr. Speaker, ఇది ఒక point of order కాకపోయినా, దానికి సమాధానం నేను చెప్పతాను. ఈ Planning portfolio ఇంకా నా చేతుల్లోనే వున్నది అది నా నుంచి పోయిందని అనుకొంటున్నారేమో పోలేదు.

*Provincialisation of Taluk Headquarters Hospitals in the State*

*444 Q. Sri S. VEMAIAH :—Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state:

(a) whether all the Taluk Headquarters Hospitals in the State are provincialised; and

(b) if not the reason thereon?

The Hon. Sri D. SANJIVAYYA :—

(a) The answer is in the negative.

(b) Some Taluk Headquarters Hospitals have not yet been provincialised due to financial stringency.

(ఎ) లేదు,

(బి) కొన్ని తాలూకా కేంద్రాలలో వుండేటటువంటి ఆస్పత్రులను ధనాభావముచేత తీసుకొనడానికి వీలులేకుండాపోయింది.

Sri S. VEMAIAH — కనీసం ప్రతి తాలూకా కేంద్రాలలో వుండే ఆస్పత్రులనైనా provincialise చేయడానికి వెంటనే పూనుకుంటారా ?

The Hon. Sri D. SANJIVAYYA — వెంటనే అన్నీ provincialise చేయడానికి వీలులేదు. కాని క్రమేణా, అన్ని ఆస్పత్రులు స్వాధీనం చేసుకోవాలనే ప్రభుత్వముయొక్క ఉద్దేశ్యము, విధానముకూడా.

Sri R. SIDDANNA GOWD.— రెండవ పంచవర్ష ప్రణాళికలోనైనా headquarter hospitals అన్నీ provincialise చేయగలరా ?

The Hon. Sri D. SANJIVAYYA :- తప్పక చేయగలమనే ఆశ నాకు ఉన్నది.

Sri PRAGADA KOTAIAH — అధ్యక్షా, ప్రభుత్వము వారు స్వయముగా నిర్వహించేటటువంటి ఆస్పత్రులమాట అటుంచి ప్రజలు దాదాపు 20 వేల ధనము, కావలసిన భవనాలు ఇచ్చి ఆస్పత్రులు పెట్టవలసినదంటే ప్రభుత్వము కదలకుండా ఉన్నది. ఈ విషయములో ప్రభుత్వముయొక్క విధానమేమిటో వివరించగలరా ?

The Hon. Sri D. SANJIVAYYA :— ప్రభుత్వ విధానము చాలా స్పష్టముగానే యున్నది. ఎవరైతే విరాళాలు ఇచ్చి వైద్యశాలలను నిర్మించాలని అనుకొంటారో, వారు కేవలం కట్టడాలకు గాను ఎంత ధనాన్ని ఇస్తారో దానికి రెండింతలు, ప్రతి సంవత్సరం దానికయ్యే recurring expenditure నిమిత్తము ఇచ్చినట్లైతే తప్పకుండా ప్రభుత్వము అటువంటి విరాళాలను అంగీకరించి ఆ పనికి పూనుకొంటుంది.

Sri K. MALAKONDIAH :— అధ్యక్షా, ప్రస్తుతం ఈ ఆస్పత్రుల విషయంలో ఎన్ని వేలమంది జనాభాకు ఒక డాక్టరు ఉంటున్నారో చెప్పగలరా ?

The Hon. Sri D. SANJIVAYYA — దీనికి ప్రత్యేకంగా ఇంకొక ప్రశ్న వేసినట్లైతే సమాధానము చెప్పుతాను.

Sri T. POTHA RAJU — ఇంతకుముందు మంత్రిగారు సమాధానం చెప్తూ ఆస్పత్రులకు గాను బిల్డింగులు కట్టడానికి ప్రజలు సహాయపడితే, తప్పకుండా వాటిని అమలు జరుపుతామని అన్నారు. విజయవాడలో హాస్పిటలు కట్టడానికి 70 వేల రూపాయలు ప్రజలనుంచి విరాళాలు వచ్చాయి. అక్కడ ఇప్పుడున్న గవర్నమెంటు site అమ్మితే 3 లక్షల రూపాయలు వస్తుందని తెలుస్తుంది. ఈ మూడు లక్షలరూపాయలు, 70 వేల రూపాయలు పెట్టి ఆస్పత్రి కట్టేందుకు ప్రభుత్వం అనుమతి నిచ్చినట్లైతే ఇంకా public నుంచి ఎక్కువ విరాళాలు వచ్చే అవకాశమున్నదని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. కనుక ఈ విషయంలో ప్రభుత్వం తగుచర్య తీసుకుంటుందా ?

The Hon. Sri D. SANJIVAYYA — ఈ విషయంలో ఉత్తరువులు జారీచేసినట్లు జ్ఞాపకమున్నది. కాని తిరిగి విచారించి చెప్పుతాను.

Sri P. GUNNAYYA — అధ్యక్షా, ప్రభుత్వ ఆస్పత్రులలోను, స్థానిక సంస్థల ఆస్పత్రులలోను, బొబ్బిలి పార్వతీపురము, చీపురపల్లి ఆస్పత్రులలోను కుష్ఠురోగులు అస్పత్రికి వెళ్ళితే డాక్టర్లు మందులు లేవంటారు. కాని డాక్టర్లకు private గా ఒక వందరూపాయలిచ్చినట్లైతే, అటువంటి వారికి treatment ఇస్తున్నారు. ఆ విధంగా డబ్బు పుచ్చుకొని కుష్ఠురోగులకు treatment ఇవ్వడానికి ప్రభుత్వము అనుమతించిందా ? లేకపోయినట్లైతే ఈ కుష్ఠురోగులకు ప్రత్యేకంగా ఒక వారమును నిర్ణయించి, వారికి తగినటువంటి మందులు ఇచ్చి ఆ కుష్ఠురోగమును మాన్పటానికి ప్రభుత్వము ఆలోచిస్తుందా ?

The Hon. Sri D. SANJIVAYYA — కుష్ఠురోగానికి దీనికి ఏమీ సంబంధంలేదు. కాని ప్రభుత్వము డబ్బుతీసుకొని మందు ఇవ్వవలసిందని చెప్పదు. ఒక వేళ, ఏ డాక్టరైనా ఆ విధంగా చేసినట్లైతే, అది మా దృష్టికి తెచ్చినట్లైతే అతనిపైన కఠినచర్య తీసుకోడానికి సిద్ధంగా ఉన్నాము.

Sri K. SUBBA REDDI — నిన్నటి రోజున ఒక ప్రశ్నకు జవాబు చెప్తూ 80 చ. మైళ్ళకు ఒక ఆస్పత్రి గల జిల్లాలుకూడా

ఉన్నాయని అన్నారు. అటువంటి ఆస్పత్రులలో కూడ మందులు లేకుండా ఉన్నది. ఈ ఆస్పత్రులను provincialise చేసే విషయములో, అటువంటి ఆస్పత్రులకు priority ఇవ్వటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా?

The Hon. Sri D. SANJIVAYYA:—Provincialise చేసేటప్పుడు, అన్ని విషయాలు సమగ్రంగా పరిశీలించి, వెనుక బడిన ప్రాంతాలు, 80 చ. మైళ్ళకు ఒక ఆస్పత్రికూడ లేనటువంటి ప్రాంతాలు, ఇవన్నీ కూడ చూచి వాటికి తగినట్లు priority ఇస్తాము.

Sri T. NAGI REDDI :— రాష్ట్రములో, తాలూకా కేంద్రాలలో ఉన్న మొత్తం ఆస్పత్రులలో, ఎన్ని ఇది వరకు provincialise చేయబడినాయి. ఇంకా provincialise చేయకుండా, మిగిలి ఉన్నవి ఎన్ని ఉన్నాయి.

The Hon. Sri D. SANJIVAYYA :— 63 ఆస్పత్రులు provincialise అయినాయి. ఇంకా 36 ఆస్పత్రులు provincialise కాకుండా ఉన్నాయి.

Sri M. VEERABHADRAM — ప్రస్తుతము ప్రభుత్వానికి ఉన్నటువంటి ఆర్థిక స్తోమతనుబట్టి, సంవత్సరానికి ఎన్ని ఆస్పత్రులను provincialise చేయాలనే విషయంలో ప్రభుత్వానికి ఏదైనా ఒక పథకమున్నదా?

The Hon. Sri D. SANJIVAYYA :—ప్రతి సంవత్సరము 2 ఆస్పత్రులు provincialise చేయాలనుకొన్నాను. కాని ఈ సంవత్సరం ప్రత్యేకంగా అద్దంకిగల ఆస్పత్రినిచేర్చి, దానితోకూడ మూడు ఆస్పత్రులను provncialise చేయదలచుకొన్నాను.

Sri PRAGADA KOTAIAH :— మంత్రిగారు ఇంతకు ముందు అడిగిన ప్రశ్నకు జవాబుచెప్తూ, ఆస్పత్రి భవనానికిగాను ఎంతడబ్బు కావలసి యుంటుందో, దానికి రెండింతలు recurring expenditure కు గాను ఇచ్చినట్లైతే, అక్కడ ఆస్పత్రిని నిర్మించడానికి ఏమి అభ్యంతరం లేదని చెప్పారు, అదేవిధంగా ఒంగోలు తాలూకాలో తిమ్మసముద్రం అనే గ్రామంలో ప్రజలు 10 వేల రూపాయలు భవనానికిన్నీ 20 వేలు రూపాయలు దాని recurring expenditure కు గాను ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని

నేను స్వయంగా మంత్రిగారికి 5 మాసాల క్రితం ఒక అర్జీ దాఖలు చేశాను. దాని విషయం ఏమి జరిగినదో చెప్పుతారా?

The Hon Sri D. SANJIVAYYA — దీనికి ప్రత్యేక ప్రశ్న వేస్తే చెప్పుతాను. కాని non - recurring expenditure కు ఒక 5 వేలురూపాయలు recurring expenditure కు 10 వేలు రూపాయలు అంతాకలపి 15 వేలు రూపాయలకు ఒక ఆస్పత్రి కావాలంటే చాలాకష్టము, అందువల్ల estimates, plans అన్నీకూడా చూచి దాన్ని నడపడానికి కనీసం ఎంత ధనం కావలసియుంటుందో, అంత ధనాన్ని ఇవ్వగలిగితే, అప్పుడు ఏర్పాటు చేయడానికి వీలుంటుంది.

Sri PRAGADA KOTAYYA — మంత్రిగారు చెప్పిన సూత్రం ఏమయింది?

The Hon. Sri D. SANJIVAYYA :— ప్రతి సూత్రానికి కూడా ఒక మినహాయింపు వుంటుంది.

Sri VAVILALA GOPALAKRISHNAIAH -Taluk headquarters hospitals ను provincialise చేయటానికి ఒక priority list ను తయారు చేశామని మంత్రిగారు చెప్పారు. అయితే సత్తెనపల్లి తాలూకా headquarters hospital ఆ లిస్టులో యున్నదో చెప్పగలరా?

The Hon. Sri D. SANJIVAYYA — Priority అనేది ఏమీలేదు. గుంటూరు జిల్లాలో మట్టుకు provincialise చేయబడేవి మూడు ఆస్పత్రులు వున్నవి. అవి సత్తెనపల్లి, వినుకొండ, రేపల్లె.

Sri P. PUNDARIKAKSHACHARYULU — ఈ తాలూకా headquarters hospitals ను provincialise చేసే సందర్భములోను, Medical services ను provincialise చేయడంలోను ప్రభుత్వానికి ఏదైనా సమగ్రమైన విధానం వుందా? ఉంటే, అది ఎటువంటిదో వివరిస్తారా?

The Hon. Sri D. SANJIVAYYA :— ఈ విషయములో ప్రభుత్వ విధానము ఏమిటో యింతవరకూ చెబుతూనే వున్నాను.

ఇంకా సమగ్రమైన విధానం వుందా అని అడిగితే, నాకు అర్థం కావడం లేదు.

Sri B. LAKSHMINARASA RAJU :— పాలకొల్లులో సుమారు అయిదు లక్షల విలువచేసే భవనము హాస్పిటల్‌కుగాను యిస్తామని అద్దేపల్లి సత్యనారాయణగారు వాగ్దానం చేశారని విన్నాను. ఇది నిజమేనా? అట్లాంటప్పుడు దానికి ప్రభుత్వం జవాబు ఏమిచెప్పింది. ఇంతవరకు ఆ భవనము తీసుకోకుండా ఎందుకు నిరాకరిస్తున్నదో చెప్పగలరా?

The Hon. Sri D. SANJIVAYYA —ఆ విషయము నాకు జ్ఞాపకములేదు. ఆలోచిస్తాను.

Sri N. SIVARAMI REDDI — ప్రభుత్వం చెబుతున్న ప్రకారము సంవత్సరం ఒకటింటికి రెండో మూడో హాస్పిటల్సు మాత్రం provincialise చేస్తామని అంటున్నారు. ఆ విధంగా చూస్తే, రాష్ట్రములో వున్నవన్నీ provincialise చేయటానికి 11 సంవత్సరాలు పడుతుందని అనుకుంటాను. మంత్రిగారు మరొక ప్రశ్నకు సమాధానము చెబుతూ, రాబోయే పంచవర్ష ప్రణాళిక పూర్తి అయ్యేలోపుగానే అన్ని హాస్పిటల్సున్నూ provincialise చేస్తామని అంటున్నారు. మొదట పంచవర్ష ప్రణాళిక క్రింద ఆరు లక్షలు ఖర్చుచేసి, రేపు వచ్చే రెండవ పంచవర్ష ప్రణాళిక గడువులోగా అన్నీ పూర్తి చేస్తామని మంత్రిగారికి గట్టి నమ్మకము వున్నదా?

The Hon. Sri D. SANJIVAYYA :— నాకు ఆ నమ్మకము తప్పకుండా వుంది. ఈ సంవత్సరము ఆర్థికపరిస్థితులనుబట్టి యీ విషయము నిర్ణయించుకున్నాము. కాని సభ్యులు ఆ విధంగా జరుగుతుందా లేదా అనేది ఎట్లా ఊహిస్తున్నారో నాకు అర్థం కావడంలేదు. రెండవ పంచవర్ష ప్రణాళికవరకు అక్కరలేదు. అంతకుముందేగూడా, అంటే యీ రెండు, మూడు సంవత్సరాలలోనే అన్ని హాస్పిటల్సున్ను పూర్తి చేయబడవచ్చు.

Sri T. NAGI REDDI :— ఏ ఏ జిల్లాలలో యెన్నెన్ని హాస్పిటల్సు provincialise చేయవలసినవి వున్నవో చెబుతారా?

The Hon. Sri D. SANJIVAYYA :—చెప్పగలను కాని, టైము కావలసివుంటుంది. అయినా చెబుతాను.

| | | | | | |
|---|---|---|---|---|---|
| విశాఖపట్టణం | 3 | కృష్ణా | 4 | కర్నూలు | 4 |
| శ్రీకాకుళం | 5 | నెల్లూరు | 7 | చిత్తూరు | 2 |
| తూర్పుగోదావరి | 2 | అనంతపురం | 2 | గుంటూరు | 3 |
| పశ్చిమగోదావరి | 2 | కడప | 2 | | |

Sri T. NAGI REDDI — ఈ లిస్టునుబట్టి ఏ ఏ జిల్లాలలో ఎక్కువ హాస్పిటల్సు provincialise చేయవలసినవి వున్నవో ఆ జిల్లాలలో వాటికి priority యివ్వటానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

The Hon. Sri D. SANJIVAYYA — ఆలోచిస్తుందండి.

Sri R. SIDDANNA GOWD :— అనంతపురం జిల్లాలో provincialise కాని హాస్పిటల్సు ఎక్కడెక్కడ వున్నవి ?

The Hon Sri D. SANJIVAYYA :— నాకు తెలిసినంత మట్టుకు లోకల్ ఫండ్ హాస్పిటల్సుగా వున్నవి ధర్మవరంలో ఒకటి, కళ్యాణదుర్గములో ఒకటి.

Sri B. SANKARAYYA —ఇదివరకు కోవూరు హెడ్ క్వార్టర్సు హాస్పిటల్ విషయమై అడిగితే, ఆ విషయం నాకు తెలియదు, అయినను విచారించి చర్య తీసుకుంటానని మంత్రిగారు చెప్పారు. ఆ విషయంలో చర్య తీసుకున్నారా ? మరచి పోయి ఉంటారా ?

The Hon. Sri D. SANJIVAYYA :—నేను మాత్రం మరచి యుండను. కాని యీ విషయం గురించి నన్ను హఠాత్తుగా అడిగితే, నేను జవాబు ఎట్లా చెప్పగలను, వేరే ప్రశ్నగా వేస్తే తప్పకుండా దాన్ని గురించి information తెప్పించి చెబుతాను.

Sri V. SRI KRISHNA :— మంత్రిగారు hospital ను కొత్తగా ఏర్పాటుచేసే విషయంలో recurring, non-recurring expenditure 1:2 proportion లో వుండాలన్నారు. ప్రగడ కోటయ్యగారు వేసిన ప్రశ్నకు సమాధానం చెబుతూ ఆ proportion లో వ్యాఖ్యానం చేసిన ఒక ఉదాహరణ చెపితే మరొక విధంగా సమాధానం చెప్పారు. అసలు amounts కనీసం ఎంత వుండాలో తెలియచేస్తే ప్రజలు తమ తంటాలు తాము పడగలరో పడ

తారు. కనుక వారికి ఖచ్చితముగా కనీస విరాళము ఎంతో నిర్ణయించి యిప్పుడైనా చెప్పగలరా?

The Hon. Sri D. SANJIVAYYA.— ఈ విషయములో ఖచ్చితముగా యింత అని నేను చెప్పలేను. ఆయా ప్రాంతాలను బట్టి, అక్కడి పరిస్థితులను బట్టి కొన్ని మార్పులు చేయవలసి వుంటుంది. కనీసము ఒకటి, రెండు లక్షలు అయినా అయితే తప్ప అక్కడ హాస్పిటల్ కట్టడానికి వీలుండదు అని చెబుతున్నాను.

*September Examinations in Government Training Schools*

* 445 Q.—Sri T. LAKSHMINARAYANA REDDI — Will the Hon. the Minister for Education and Industries be pleased to state whether there is any proposal to hold September Examinations for secondary and higher failed teachers in Government Training Schools?

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO — A supplemental examination will be held in September 1954 for the benefit of the candidates who have failed in T. S L. C. Examination held in March 1954.

మొన్నమార్చి పరీక్షలో fail అయిన T. S. L. C. విద్యార్థుల లాభంకోసం, మరల సెప్టెంబరులో సప్లిమెంటరీ పరీక్ష జరుప బడుతుంది.

*Free Supply of Quinine in Villages.*

* 448 Q. —Sri T. LAKSHMINARAYANA REDDI — Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state whether quinine is supplied free in villages ?

The Hon. Sri D. SANJIVAYYA .— Quinine is supplied free only in the endemic malarial villages of the State, Sir.

Sri T. NAGI REDDI:— ప్రతి జిల్లాలోనూ రివిన్యూ ఉద్యోగస్థుల చేతులలో కొంత quinine వుంచి, మలేరియావున్న గ్రామాలలో ఉపయోగించటానికి ప్రభుత్వానికి ఏదైనా పథకము వుందా?

The Hon Sri D SANJIVAYYA —నావద్దవున్న కాగితములను బట్టి చూస్తే ఆ విధంగా రివిన్యూ ఉద్యోగస్థులకు సప్లైచేసేటట్లు పథకము ఏమీలేదు. కాని గ్రామాలలో అక్కడక్కడా social workers గా వుండేవారి చేతులలో పెట్టి ఎక్కడెక్కడైతే మలేరియా వ్యాపిస్తూ వున్నదో అక్కడ సరఫరా చేయటానికి ఏర్పాట్లు చేశాము

Sri R. VENKATAJAGGA RAO — మలేరియా నిర్మూలించటానికి సరఫరా నిమిత్తం quinine మాత్రలను social workers చేతులలో పెట్టి సరఫరా ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి గారు చెబుతున్నారే ఆ social workers ఎవరో చెబుతారా ?

The Hon Sri D. SANJIVAYYA —Social workers are social workers.

Sri T. NAGI REDDI —మలేరియా ప్రాంతాలలో quinine supply చేయటానికి ప్రతి జిల్లాలోనూ పలుప్రాంతాలలో ఏ ఏ పద్ధతి మీద సరఫరా చేయబడుతున్నది ? ఆ ఏర్పాట్లు ఏమిటో తెలియ జేస్తారా ?

The Hon. Sri D. SANJIVAYYA —ఆంధ్రరాష్ట్రంలో ప్రతి జిల్లాలోనూ మలేరియా ప్రాంతాలు ఎన్నోవున్నవి. అక్కడ పనిచేసే వారికి మలేరియా ఎలవన్సు యిస్తున్నాము.

Sri C. SUBBARAYUDU .— ఎవరెవరి ద్వారా ఎక్కడ అయితే ఈ quinine distribute చేయిస్తున్నారో, అటువంటి ప్రాంతాలలోని ప్రజలకు చాలామందికి యీ quinine ఫలితము పొందటానికి వీలులేకుండా వున్నది. ఫలానావారిద్వారా యీ quinine పంచి పెట్టుతున్నారనే విషయము ప్రజలకు తెలియజేయటానికి ప్రభుత్వము పూనుకుంటుందా ?

The Hon. Sri D. SANJIVAYYA — ఎవరినైతే యీ quinine ను distribute చేయటానికి ప్రభుత్వము ఏర్పాటు చేసిందో వారివారి ద్వారా ప్రజలకు తప్పకుండా తెలియ జేయుటానికి ప్రభుత్వం పూనుకుంటుంది.

Sri S. VEMIAH:— Will the Government consider the desirability of supplying quinine through village officers and Panchayat Board Presidents ?

The Hon. Sri D. SANJIVAYYA —The Government will consider.

*Shifting of B T College from Kurnool to Cuddapah*

449 Q—Sri P NARASIMHA REDDY — Will the Hon. the Minister for Education and Industries be pleased to state:

(a) whether there is a proposal to shift the B. T College of Kurnool to Cuddapah, and

(b) if so, when?

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO — (a) and (b). The proposal to shift the B. T. College from Kurnool to Cuddapah from April 1954 has been dropped.

*Supply of medicines to Government and Local Board Hospitals and Dispensaries.*

* 452 Q—Sri P. RANGA REDDI — Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state

(a) whether there are any recognised agencies for supplying medicines to Government and Local Board Hospitals and Dispensaries; and

(b) whether there is any Government managed medical stores in the State

The Hon. Sri D. SANJIVAYYA :—

(a) All medicines required for Government and Local Fund Medical Institutions are supplied by the Medical Stores Depot, run by the Central Government.

(b) The answer is in the negative.

*Grants for the improvement of Art.*

*453 Q—Sri T. LAKSHMINARAYANA REDDI — Will the Hon. the Minister for Education and Industries be pleased to state whether the Government are

giving any grants to any private schools or individuals to improve Art?

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO.— No, Sir.

*Abolition of Entertainment tax.*

*459 Q—Sri S. VEMIAHA — Will the Hon. the Minister for Education and Industries be pleased to state

(a) Whether it is a fact that the Government abolished entertainment tax, and

(b) if so, the nature of entertainments exempted and the amount of money foregone?

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO —

(a) and (b) The Government have not abolished the Entertainment tax. They have, however, ordered that exemption from liability to tax previously granted in the case of the following entertainments be continued as noted below

| | | |
|---|---|---|
| (i) | Music and dance performances by Registered Sabhas. | from 1—11—'53 to 31—10—'54 |
| (ii) | Dramatic performances | from 1—4—'54 to 31—3—'56 |

The revenue foregone in respect of (i) is roughly estimated at Rs. 20,450. Information regarding (ii) is not readily available.

Entertainment tax గవర్నమెంటు abolish చేయలేదు. కాని యిదివరకు ఉంటూ వచ్చిన exemption యింకముందు కూడా పొడిగించాం. Music and dance performances ను registered సభలవారు జరుపుతున్నపుడు 1-17-1953 తేదీనుండి 31-10-1954 వరకు exemption ఇచ్చుటకు కాలపరిమితి పెంచారు. Dramatic performances కు మట్టుకు 1-4-54 నుండి 31-3-56 వరకు exemption యిచ్చారు. మొదటి దాని విషయంలో ఆదాయం దాదాపు రు. 20,450/- పోయి వుంటుంది. రెండవ దానికి information ready గా లేదు.

Sri S. VEMIAHA — Athletic associations లో పోటీలు, కుస్తీలు వగైరా వాటికి కూడ గవర్నమెంటు exemption యివ్వడానికి ప్రయత్నిస్తుందా ?

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO — ప్రతిదానికి తగినంత కారణం చూపించి అడుగుతే, ప్రభుత్వము నకు అంతగా యివ్వాలని నమ్మకముతోస్తే, exemption యివ్వడానికి ప్రయత్నిస్తుంది.

Sri VAVILALA GOPALAKRISHNAIAH — Entertainment tax నుండి exempt చేస్తూ నాటకాలు వేసుకొనడానికి మాత్రము మూడువందలు, నాలుగువందలు deposit చేయాలని నిర్బంధముగా కోరడము జరుగుతోంది. అది యెందుచేత నండీ ?

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO — అది నాటకాలకు అయి వుండదండీ.

Sri M. VENKATASUBBA REDDI — రాయలసీమ క్షామ నివారణ నిధికి ప్రదర్శించిన ఒక నాటక సందర్భంలో entertainment tax exempt చేసినప్పటికీ, రూ. 300 లు deposit ను Commercial Tax Officer నా వద్దర ఖచ్చితంగా వసూలుచేశారు. Deposit మొత్తమును తరువాత వాపసు చేయబడింది. కాని పేద సంస్థలనుండి నిర్బంధముగా tax exempt చేసిన సందర్భంలో కూడా వసూలు చేయటం అర్థరహితము.

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO — అయితే ఒక విషయంవుంది. వీటికి application పెట్టుకునేవారు నిజంగా drama వేస్తున్నారా ? లేదా ? వాటిల్లో సరియైన వుపయోగాలు వున్నవా ? లేవా ? అని తెలిసికొనుటకు అయి వుండవచ్చు. వారు deposit చేసిన amount వాపసు చేస్తారు. అది వారికి అందే వుండవచ్చు.

Sri S. NARAYANAPPA — ఈ entertainment taxలో నూటికి తొంబదివంతులు ప్రభుత్వం స్థానిక సంస్థలకు ఇస్తున్నది. ఈ taxను

వసూలు చేసే అధికారం ప్రభుత్వము స్థానిక సంస్థలకు యిచ్చుటకు ఆలోచిస్తుందా ?

The Hon. Sri S B. P. PATTABHIRAMA RAO,—"No answer."

Sri VAVILALA GOPALAKRISHNAIAH - అధ్యక్షా, యీ entertainment tax నుంచి నాటకాలకు exemption యిచ్చామన్నారు. దానికి ఒక application పెట్టుకోవాలి. ఆ పెట్టుకున్న application మీద జవాబు వచ్చేటప్పటికి, నాటక ప్రదర్శనం చేసే తారీఖు గడచిపోతున్నది. నాటక ప్రదర్శనం అంతటితో ఆగిపోతోంది. Registered bodies application పెట్టుకోవాలంటున్నారు. అప్పుడప్పుడు యేర్పడిన సంఘాలకు tax exemption యిస్తారా ?

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO — మొదటి విషయం, మీరు తగినంత అవకాశము వుండి, 4, 5 రోజులు ముందుగా పెట్టుకుంటే, తప్పకుండా యిస్తాము కాని వ్యవధి లేకుండా trunk telephone చేస్తే, అది సాధ్యమైన పనియేనా? కనుక కొద్దిరోజులు ముందుగానే application పెట్టుకుంటే మంచిది.

Sri C. V. K. RAO — మంత్రుల సంచార కార్యక్రమములో entertainment జరుపుకొన్నప్పుడు దానిపైనకూడా ఒక tax విధిస్తే బాగుంటుందని నా సూచన.

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO — మంత్రుల ఒక్కరిపైనే కాదు. ఈ మధ్య వారి పార్టీ వారు రామచంద్రపురంలో అలాంటి సభ ఒకటి జరిపినట్లు నాకు గుర్తుకు వచ్చింది.

Mr. SPEAKER :— శ్రీ C. V. K. రావు గారి ప్రశ్నలు interesting గానే వుంటాయి. కనుక వారు questions సామంత్రం వేస్తే బాగుంటుంది. (Laughter)

The Hon. Sri N. SANJEEVA REDDI :— వారి ప్రశ్నల పైన కూడ additional tax వేయడానికి ప్రభుత్వము ఆలోచిస్తుంది (Laughter)

*Discharge of Prohibition Guards in Kurnool District*

* 465 Q. —Sri M VENKATASUBBA REDDI — Will the Hon. the Minister for Education and Industries be pleased to state

(a) whether it is a fact that about thirty Prohibition Guards in Kurnool District were discharged from service in the month of November 1953 ,

(b) whether it is a fact that most of these guards who were discharged served for about five to six years in the last war and also put in a service for six or seven years in the Prohibition Department since then,

(c) the reasons for which these poor people were removed from service; and

(d) whether the Government propose to show them employment in any other Department?

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO—

(a) Yes. Thirty-one Prohibition Guards were discharged from service during the month of November, 1953 in Kurnool district.

(d) Only one Prohibition Guard had military service to his credit. Those that have put in more than six years of service in Prohibition Department are only five in number.

(c) These Prohibition Guards held appointments under emergency provisions only and were liable to be replaced as soon as qualified candidates became available.

(d) Those that are suitable for employment will be given preference to outsiders in other Departments when fresh vacancies arise.

Sri K. RAMAIAH CHOWDARY :— ఈ ప్రశ్నకు జవాబులో కొంతమంది prohibition guards ను discharge చేశామని చెప్పారు. Prohibition విషయంలో వారు లంచాలు తీసుకొన్నారనా? లేక వారు యేమైనా డబ్బు కాజేశారనా? లేక prohibition successful కాలేక వారిని మంత్రిగారు ముందుగా తీసివేశారా?

The Hon. Sri S. B P. PATTABHIRAMA RAO — గౌరవసభ్యుడు ప్రశ్న అర్థము చేసుకోలేదు, జవాబు అర్థము చేసుకోలేదు. అసలు prohibition guards లో నిర్ణీతమైన qualification లేనివారినే తగ్గించి వేశారా అన్నదే అసలైన ప్రశ్న. దానికి జవాబు చెప్పాము.

Sri P. RANGA REDDI — ఈ ప్రశ్నకు జవాబు చెప్పేటప్పుడు మూడవ భాగానికి జవాబు రాలేదు. అసలు యీ prohibition guards ను యే కారణంచేత తీసివేశారు? తీసివేసిన వారి disqualification యేమిటి? Service లో వున్న వారికి additional qualifications యేమిటి?

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO — తీసివేసిన వారికి disqualifications వున్నాయి. వారికి height, chest measurements నిర్ణీతప్రకారము లేవు. Emergency కోసము యెవరో కొందరిని తీసుకొన్నారు. ఈ విధంగా తీసుకొన్నందువల్ల efficiency తగ్గిపోయింది. అటువంటి disqualifications వున్నవారు, unqualified people, వున్నందువల్ల efficiency తక్కువవు తున్నది. అందువల్ల efficiency పెంచడానికి height chest నిర్ణీత పరిమితి ప్రకారము వుండి, minimum prescribed general educational standard, నిబంధనల ప్రకారము వున్నవారిని తీసుకొన్నాము. వాటికి తక్కువగా వున్న వారిని తీసివేశాము. హెచ్చుగా వున్న వారిని retain చేశాము. Emergency వారిని తప్ప, permanent వారిని యెవ్వరిని తీసివేయులేదు,

Sri M. VENKATASUBBA REDDI :— మంత్రి గారు జవాబు చెప్పుతూ, ఎత్తు తక్కువ, chest లేదు, తక్కువ అయిపోయిందనే disqualifications బట్టి తీసివేశామన్నారు. Great war లో ఆరు సంవత్సరాలు పనిచేసి, Prohibition Department లో 5, 6 సంవత్సరాలు పనిచేసిన కొందరు వ్యక్తులను ఆ కారణాలచేత తగ్గించివేస్తే, ఆ వ్యక్తుల యొక్క యిన్ని సంవత్సరాల service ఏమౌతుంది. మరొక department లో నైనా చేరి, service count కాకపోయినచో వారిగతి యేమవుతుందో ప్రభుత్వము ఆలోచిస్తుందా?

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO — Qualifications లేకుండా వారిని వేస్తే efficiency తగ్గ

పోతుంది. అప్పుడు emergency గా మనుష్యులు దొరకక పోయినందువల్ల వారిని వేశాము. Qualifications లేని వారిని వేస్తే యెక్కడా efficiency పెరగదు. అందువల్ల, కొంతకాలం పనిచేసినమీదట వారిని తగ్గించవలసి వచ్చింది. ఇతర departments లో ఏ peons గానో లేక యితర postsలో educational qualifications, prescribed chest, height measurements అవసరము లేని చోట్ల వారికి preference యివ్వమని order చేశాము.

Sri G. SATYANARAYANA — Efficiency తగ్గిపోయిందని చెప్తూ, యిదివరకు కన్న యెత్తు తక్కువ అయిందని, chest తగ్గిందని మంత్రిగారు చెప్పారు. Efficiency, యెత్తు, chest సామర్థ్యము వుండగా, లేక వారికి లోపాలు వున్నాయా ?

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO — గౌరవ సభ్యునకు చీకటిలో గోచరించదనే కారణము నాకు తెలియదు కాని, ప్రతి department లోనూ efficiency అనే standard ఒకటి పెట్టారు. Military, Police, Prohibition (Excise అన్నమాట.) యీ Departments లో educational qualifications వుండాలి, యీ height, chest measurements వుండాలి అని కొన్ని rules వున్నాయి. Rules, principles ప్రకారం; chest పెరుగుతే stamina పెరుగుతుంది. Chest పెరిగితే పని బాగుగా చేయడానికి అవకాశము వుంటుంది. అందుకని, వాటికి కొన్ని rules, నియమాలు వున్నాయి. కాని యెత్తు, chest, educational qualifications లేకుండా వారిని యెక్కడ తీసుకొంటారు. Efficiency పెంగడానికి, discipline బాగా వుండడానికి యీ rules ను అనుసరిస్తాము.

Sri T. NAGI REDDI:—ఈ 6, 7 సంవత్సరముల Service గల 20 - మంది Prohibition Guards లో యెంతెంత మంది యెన్నెన్ని సంవత్సరములు యీ Department లో పని చేశారో తెలియజేస్తారా ?

The Hon. Sri S B P PATTABHIRAMA RAO—

| | | | |
|---|---|---|---|
| 1 | గార్డు | 7 | సంవత్సరములు |
| 4 | గురు గార్డ్సు | 6 | ,, |
| 5 | ,, ,, | 5 | ,, |
| 6 | ,, ,, | 3 | ,, |
| 12 | , ,, | 2 | ,, |
| 3 | ,, ,, | 1 | సంవత్సరము పనిచేశారు. |

Sri S. VEMAIAH — అయ్యా, 6, 7, 5 సంవత్సరముల సర్వీసుగల వారిని తీసివేశారు వారిని యింటికి పంపుతూ, యేమైనా డబ్బు యిచ్చారా? లేక వారిని ఊరికే తరిమివేశారా?

The Hon. Sri S B. P. PATTABHIRAMA RAO—Temporary and emergency Services కు యేవిధంగా rules ను అమలుపరుస్తారో, అదేవిధంగా అమలు పరుస్తారు.

The Hon. Sri N. SANJEEVA REDDI —1949 - 50 మధ్య నేను Prohibition in charge గా వున్నప్పుడు యీ Department ను Police Department కు అప్పగించాలని నిర్ణయించాము. అప్పటివరకు Excise Department లో యీ rules యేమీలేవు ఏ డిపార్టుమెంటులో నైనా chest, height, measurements కావాలి. Ultimate గా యీ Prohibition Department నుండి వారిని Police Department లోకి absorb చేసేటప్పుడు ఆ Police నిబంధనలే వీరికీ వర్తిస్తాయి. అందుకని అప్పుడు వారిని తగ్గించే బదులు, యిప్పటినుంచే అర్హులైనవారికి training యిచ్చి Police department లో వుండే నిబంధనలనే వారికి వర్తింపజేసిన alternate గా వీరిని Police Department లోకి absorb చేయవీలగును. అందుచేత యివన్నీ ఆనాడు నిర్ణయించుకున్నాము. ఆ విధంగానైనా, వారికి alternative employment యిప్పుడే చూపితే మంచిది. ఇంకా నాల్గేండ్లు అయిన తరువాత అయితే వారికి కష్టం, చిక్కులు యెక్కువ అవుతవి. ఇదితప్ప వీరిని discharge చేయడానికి వేరే కారణం యేమీలేదు. అందుచేత ఒక standard అనేది fix up చేసి కొందరిని disqualify అయిన వారిని తగ్గించి వేశారు ఇది తప్ప మరి

ఏయితర కారణాలు లేవు. Police Department లో వారిని వుంచుకోడానికి వీలు లేదు. ఈరోజున కాకపోతే, మరొకరోజునైనా నోటీసువేస్తే వారికి యింకా కష్టం కల్గుతుంది.

*Students' Federation.*

* 471 Q.—Sri T LAKSHMINARAYANA REDDI,—Will the Hon. the Minister for Education and Industries be pleased to state whether the Government issued any order to the Headmasters of High Schools that students should not be allowed to join Students Federation?

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO—The answer is in the negative

Sri T. LAKSHMINARAYANA REDDI - మంత్రిగారు అటువంటి ఉత్తరువులు ఏమీ ఇవ్వలేదని చెప్పారు. అయితే హెడ్ మాస్టర్లు స్టూడెంట్స్ ఫెడరేషన్‌లో పాల్గొన్నవాళ్ళను శిక్షిస్తున్నారు. ఇలాగే బుక్కపట్నంలో ఒక విద్యార్థిని హెడ్‌మాస్టరు సస్పెండ్ చేశారు. దాని విషయం ఏమైనా చెప్తారా?

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO — డిసిప్లిన్ కోసం హెడ్‌మాస్టరు ఏమైనా చేసే చేసిఉండవచ్చును. దానిలో మంత్రులు ఇంటర్‌ఫియర్ కావడం మంచిది కాదు,

Sri K. RAJAGOPALA RAO —విద్యార్థులను అనేకచోట్ల స్కూళ్ళనుంచి వెళ్ళగొడుతున్నారు. అటువంటి వాటిని ఆపడానికి చర్య తీసుకుంటారా?

The Hon Sri S. B. P. PATTABHIRAMA RAO:— స్టూడెంట్స్ ఫెడరేషన్ కోసం కాదు విద్యాలయాలు పెట్టింది, పాఠాలకోసం వాళ్ళు స్కూళ్ళను ఉపయోగించాలి. విద్యార్థుల శ్రేయస్సు కోసమనే చేస్తున్నాము.

Sri T. NAGI REDDI :— మంత్రిగారి నోటీసును తెచ్చిన ఒక సమస్య వారికి కూడా తెలుసు, స్టూడెంట్ ఫెడరేషన్‌లో ఉన్నవాళ్ళను డిస్మిస్ చేయకూడదని ఉన్నప్పటికీ బుక్కపట్నంలో Students Federation లో ఉన్నవారి డిస్మిస్ చేస్తున్నాడని టెలిగ్రాముల ద్వారా మంత్రిగారి దృష్టికి తెచ్చారు. కాబట్టి ఇటువంటివి జరగకుండా చేస్తారా అని అడుగుతున్నాను,

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO.— వారు ఏవో కారణాలు చెప్పారు. కాని దాన్ని గురించి విచారణ జరిగిందని చెప్పాను. కాని రిపోర్టు ఇంకా నా దగ్గరకు రాలేదు. కేవలం మార్కులు తక్కువ వచ్చినందువల్ల డిటెయిన్ చేయమని చెప్పారు. కాని అతను స్కూలుకు రానందువల్ల డిటెయిన్ చేయమని చెప్పలేదు.

Sri D. DASARATHARAMAIAH — విద్యాలయాల్లో ఇటువంటి సంఘాలు ఉండడంవల్ల విద్యావిధానం కలుషితం అవుతుందనే సంగతి మంత్రిగారికి తెలుసా? అటువంటివి లేకుండా చేస్తారా?

The Hon. Sri S. B P. PATTABHIRAMA RAO — విద్యార్థులు విద్య నేర్చుకోడం వారి విధి అయివుంది. ఆ విధంగా చేయడానికి దోహదం చేస్తాం.

Sri G. NAGABHUSHANAM —"Is the Government going to consider not to allow politics to enter into educational institutions?

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO — It will be considered.

Sri C. PULLA REDDI —విద్యార్థులమీద డిసిప్లిన్ కోసమని చర్య తీసుకుంటే దానిమీద మంత్రులు ఇంటర్‌ఫియర్ కావడం మంచిది కాదని మంత్రిగారు చెప్పారు. ఎక్కడో కాదు, మన కేపిటల్ అయిన కర్నూలులో విద్యార్థులమీద హెడ్ మాస్టరు డిసిప్లిన్ కోసం చర్య తీసుకొన్న దాన్ని గురించి మంత్రిగారు ఏమి చర్య తీసుకొన్నారని అడుగుతున్నాను

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO:— డిసిప్లిన్ అంటే ఒకటి వుంది. పరీక్షలో కాపీ చేస్తుంటే మాస్టరు పట్టుకుంటే వదిలివేయమని, చంపకాయ కొడితే హెడ్ మాస్టరు పూరుకోవచ్చునా అని అడుగుతున్నాను.

Sri PILLALAMARRI VENKATESWARLU :— Point of order, Sir, ఆ విషయం మంత్రిగారి దృష్టికి తెచ్చారు. దానిమీద ఏమి చర్య తీసుకున్నారని అడిగారు. దానిమీద మంత్రిగారు చెప్పిందేమంటే, చెంపకాయ కొట్టారని చెప్పారు. ఇటువంటి సమాధానాలు వస్తుంటే మన కార్యక్రమము ముందుకు వెళ్ళడం కష్టం అవుతుంది. అందుచేత ఖచ్చితమైన సమాధానం చెప్పితే బాగుంటుంది.

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO :— ఖచ్చితమైన సమాధానం చెప్పాను. దాన్ని వారు విసిపించుకోక పోతే నేనేమి చెయను ?

Mr. SPEAKER —The concerned member should have said, that proper answer is not given, instead of Mr Venkateswarlu raising the point of order.

The Hon. Sri S. B. P PATTABHIRAMA RAO — మొదట వారి ప్రశ్నకు సూటిగా సమాధానం చెప్పాను. ఈ విషయం వారు జ్ఞాపకం లేదని చెప్పారు. డిసిప్లిన్ గురించి నేను explain చేశాను.

*Applications for Passports to China, Russia etc,*

*477 Q. Sri T. LAKSHMINARAYANA REDDI :— Will the Hon. the Deputy Chief Minister be pleased to state:

(a) whether there were any applications for passports to China, Russia, America and Britain received by Andhra Government in 1953; and

(b) if so the action taken on them.

The Hon. Sri N. SANJEEVA REDDI .—

(a) Yes Sir.

(b) 18 applications were transfered from the Composite State and 35 applications were received during the period from 1—10—'53 to 31—12—'53 by this Government for passports for among other countries, the 4 countries mentioned. Passports were granted in 43 cases, refused in 2 cases and eight cases are pending while the necessary information is being collected.

Sri T. LAKSHMINARAYANA REDDI :— రష్యా చైనాలకు పాస్‌పోర్టులు ఇచ్చే సందర్భంలో, రష్యా, చైనాలనుంచి Cultural Delegation మన దేశానికి వచ్చినట్లే మన ఆంధ్రదేశం నుంచికూడా రష్యా చైనాలకు పోయేందుకు కావలసినవాళ్ళకు పర్మిషన్ ఇస్తారా ?

The Hon. Sri N. SANJEEVA REDDI — ఆంధ్ర దేశాన్ని రష్యాదేశంతో పోల్చినందుకు సంతోషమే. ఆంధ్ర దేశము ఒక రాష్ట్రము, భారతదేశము ఒక దేశము.

Sri PRAGADA KOTAIAH — అధ్యక్షా! ఇద్దరికి passports నిరాకరించ బడ్డాయి అని చెప్పారు. ఎనిమిదిమంది విషయంలో allow చేశారని చెప్పారు. ఆ నిరాకరించబడిన వారి పేర్లు ఏమి? Allow చేయబడిన వారి పేర్లు ఏమి?

The Hon. Sri N. SANJEEVA REDDI :— ఎవరికి ఇచ్చారు, ఎవరికి నిరాకరించారు అనేది చెప్పడం మంచిదికాదు.

Sri V. RAMA RAO.—చలపతిరావుగారికి ఏ తేదీన ప్యాస్ పోర్టు ఇవ్వబడింది?

The Hon. Sri N SANJEEVA REDDI —అంతావిచారణ చేయవచ్చు. 14, 15 తేదీలలో ఇచ్చివుండవచ్చు.

Sri V. SRI KRISHNA.—ఈ డెలిగేషన్ వెళ్ళేప్పుడు ఈ ఆంధ్రదేశాన్ని రష్యాతో పోల్చాని అది సబబుగాదని చెప్పారు. ఆ పోలికకాదు. భారతదేశం నుంచి cultural delegation వెళ్ళేప్పుడు వాళ్ళలో మనరాష్ట్రానికి సంబంధించి కొందరుంటారు. అలాంటివారికి అవకాశం కలిగిస్తారా అనేది ప్రశ్నసారాంశం.

The Hon. Sri N. SANJEEVA REDDI:—డెలిగేషనులో మన ఆంధ్రదేశంనుంచి కూడా నలుగురో, ముగ్గురో ఉండవచ్చు.

Sri P. PUNDARIKAKSHACHARYULU :— కొన్ని దేశాలకు passports నిరాకరించాం అని చెప్పారు. నిరాకరించబడిం దేశాలు ఏవో నిరాకరించని దేశాలు ఏవో చెప్తారా?

The Hon. Sri N. SANJEEVA REDDI :— ఆ details ఇప్పుడులేవు, మరోప్రశ్న వేయండి.

Sri PILLALAMARRI VENKATESWARLU :— పాస్‌పోర్టులు నిరాకరించబడ్డ వాళ్ళలో శాసనసభ్యులైన శ్రీ కాట్రగడ్డ బాలగోపాలరావుగారి పేరుకూడా ఉందా?

The Hon. Sri N. SANJEEVA REDDI.— ఇప్పుడు కాదు. అది మద్రాసులో నిరాకరించబడింది. వారు కూడా ఇక్కడే ఉన్నారు కాబట్టి వారికి తెలుసు.

Sri VAVILALA GOPALAKRISHNAIAH — Central Government propose చేస్తే మీరు ఇవ్వక్కరలేదు, వాళ్ళే ఇస్తారు. కాని non-official delegations, cultural delegations, ఇతర దేశాలనుంచి వస్తున్నాయి. అలాగే cultural delegations కు వెళ్ళే వాళ్ళకు పాస్‌పోర్టులు ఇస్తారా ?

The Hon. Sri N. SANJEEVA REDDI — Cultural delegations విషయంలో నిరాకరించబడినవి ఏమీ లేవు.

Sri D. DASARATHARAMAIAH NAIDU.— దేశంలో కొంతమంది ప్రోగ్రామ్స్ వేసుకొని, రాజకీయ ప్రయోజనముల కోసం ఇతర దేశములకు వెళ్ళడానికి ప్రయత్నం చేస్తున్నట్లు ప్రభుత్వం యొక్క దృష్టిలోకి వచ్చినదా ?

The Hon. Sri N. SANJEEVA REDDI.-అలాంటివి ప్రభుత్వం యొక్క దృష్టిలో ఉన్నాయి. ఈ దేశగౌరవానికి భంగకరంగా ప్రవర్తిస్తున్నట్లు కూడా ప్రభుత్వం యొక్క దృష్టిలోనికి వచ్చింది. అందుకే జాగ్రత్తగా ఉంటున్నాము.

*Military camping ground in Vinukonda town.*

*478-Q. Sri P. VENKATASIVIAH :—Will the Hon. the Minister for Land Revenue be pleased to state ·

(a) whether a representation has been received by the Government requesting to stop eviction of dwellers from S. No 859/1 called 'Sringaravaram' in Vinukonda town; and

(b) whether the said site is accounted as Military camping ground, and for how long; and

(c) how long the said encroachers have been dwelling on that particular site?

The Hon. Sri K. KOTI REDDI :—

(a) A representation has been received by the Government from Sri Sivaiah. It has however

been reported that a revision petition has been received by the Board of Revenue from some of the encroachers whose appeals against eviction were dismissed by the Collecter

(b) The land was classified in accounts as Military camping ground till 1938 when the classification was altered as camping ground vested in the State Government.

(c) The encroachers are reported to have been in occupation of the land since about fasli 1356

Sri P. VENKATASIVIAH —ఇవి Military Camping groundsఅని, 1938వరకు ఉన్నదని చెప్పారు. కాని వాటిలో encroachers 1356 వ ఫసలీనుంచి ఉంటున్నారు. కాని దాదాపు నేను ప్రశ్నిచ్చినప్పటి నుంచి అక్కడగుడిసెలు వేసుకొని చాలామంది బీదప్రజలు ఉంటున్నారు. అందువల్ల మీా accounts లో ఇవి తప్పుగా Military camping grounds గా classify చేయబడ్డాయి. ఈ గవర్నమెంట్, accounts ను manipulate చేస్తున్నారని నేను అంటున్నాను. మంత్రిగారు యిచ్చిన information ప్రకారం గవర్నమెంటు ఇవి Military camping grounds అని అన్నారు ఈ information తప్పు. వారు Military camping grounds గా ఆ స్థలములను చేయకముందే పేదప్రజలు వాటిలో ఉంటున్నారు. అందుచేత వారిని evict చేయమన కుండా ఏర్పాట్లు చేయడానికి ప్రయత్నిస్తారా ?

The Hon. Sri K. KOTI REDDI :— 1938 వరకు Military camping grounds అని చెప్పి accountsలో తెలిపినారు. తరువాత రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన Camping grounds అని మాత్రమే వ్రాసినారు. ఈ camping grounds విషయమై, కలెక్టరును information కావాలని అడిగాను. గౌరవనీయ సభ్యులు అడిగినటువంటి విషయాల నన్నింటి గురించి ఇదివరకున్న కలెక్టరును, ఇప్పుడున్న కలెక్టర్ ను కూడా ఆ Camping grounds ను బీదప్రజల కివ్వడానికి వీలుంటుందా ?, వీల్లేదా అని, దానినిగురించి సర్వే చ

information కావాలని అడిగాను. వారు ఆ గ్రౌండ్సును బీద ప్రజలు ఉండడానికి యివ్వకూడదని వ్రాశారు. కాని కావలసిన అన్ని details రాలేదు. Details ను కలెక్టర్ను పంపలేదు. మళ్ళీ details కోసమని అడిగాను. పేదప్రజలకు ఆ గ్రౌండ్స్ను యివ్వడానికి ఏ విధమైన ఆక్షేపణకరమైన విష యాలు లేకపోతే వారి కివ్వడానికి తప్పకుండా ఏర్పాటు చేస్తాం. లేకపోతే alternative sites ను యివ్వడానికి ఏర్పాటు చేస్తాము.

Sri R. SIDDANNA GOWD —ఇవి 1938 వరకు మాత్రమే Military camp గా ఉన్నాయి. ఆ తరువాత ఇవి Military camp గా లేకపోతే ఏ కారణాలచేత వారిని evict చేయించారండి!

The Hon. Sri K. KOTI REDDI —ఇవి Provincial Government యొక్క అధీనములో ఉన్నాయి. వాటిని గవర్నమెంటు permission లేకుండా ఉపయోగించు కొన్నట్లైతే evict చేయవచ్చు. అంతకు ముందు Military purpose కు Government of India వారు వీటిని ఉప యోగించేవారు. తరువాత వారిని ఇంకా అవి అవసరమేనా, లేదా అని మేము అడగలేదు. ఈ విషయమై Provincial accounts లో ఆ విధంగా వ్రాశారు. ఇది ఎంతవరకు అవ సరమో కలెక్టర్ను details అడిగానని ఇదివరకు చెప్పాను. వారు పంపిన informations సరిగాలేదు. నాకు నమ్మకమైనవిగా లేవు. అందుచేత సరైన information పంప మని మళ్ళీ అడిగాను.

Sri S. VEMIAH — మంత్రిగారు చెప్పడంలో 1358 ఫసలీ వరకు, అనగా 5 సంవత్సరాలుగా అక్కడ పేదప్రజలు ఇళ్ళు కట్టుకొని ఉంటున్నట్లు బుజువైంది. 5 సంవత్సరాల నుంచి వాళ్ళు అక్కడ నివసించుతుంటే వారిని vacate చేయమని eviction నోటీసులు 6 వ సెక్షను క్రింద మొదట వారికి ఎప్పుడు serve చేశారు? కేరి ప్రదేశం military grounds కు చేరాయుంది వారిని అక్కడనుంచి

vacate చేయమని నోటీసులు serve చేయకుండా యెందుకు ప్రభుత్వము ప్రయత్నించ కూడదండి?

The Hon. Sri K. KOTI REDDI — ఈ information నా దగ్గర లేదు. నోటీసు ఇవ్వాలి. ఈ విషయమై rules గురించి కలెక్టర్లును అన్ని details అడుగుతున్నానని చెప్పాను.

Sri T. POTHA RAJU.— ఇప్పుడు housesites విషయం పేద ప్రజలకు చాలా పెద్ద సమస్యగా పరిణమించినది. ప్రతి సంవత్సరం అనేక మంది పేదలకు eviction notice లు జిల్లా కలెక్టర్లు యివ్వడం జరుగుతోంది. బెజవాడలో ఈ సంవత్సరం 6 వేల 2 వందల eviction నోటీసులు జారీ చేయ బడ్డాయి. ఈ house sites విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం పేదవారికి చాలా యిబ్బంది కలుగ జేస్తున్నది. పెద్ద సంఖ్యమీద ప్రజలను ఖాళీచేయించడం సాధ్యమయే పనికూడాకాదు. అందువల్ల యిళ్ళ స్థలాల సమస్య పరిష్కరించడానికి ప్రభుత్వాని కేదైనా plan వుందా?

The Hon. Sri K. KOTI REDDI:— ఈ విషయం గురించి ఆలోచించుతాము. అయినా ఈ house sites విషయంలో ఇది వరలో హరిజనులకు 10 లక్షల రూపాయలను కేటాయించిన సంగతి గౌరవ సభ్యులందరికి మరల గుర్తుకు తెస్తున్నాను. మిగతా పేద ప్రజానీకానికి కూడా house sites యివ్వటానికి ప్రయత్నిస్తాము. ఈ విషయమై ఆలోచన చేస్తాము. పేద ప్రజలందరికీ మొత్తం మీద house sites యివ్వడానికి ప్రయత్నం చేస్తాము.

Sri P. PUNDARIKAKSHACHARYULU — అయ్యా! evict చేయటానికి, వారు గవర్నమెంట్ అనుమతి లేకుండా ఆ పోరంబోకులను ఆక్రమించడమేనా లేక ఇతరత్రా ఏమైనా కారణాలున్నాయా? అసలు గవర్నమెంట్ వారు, పోరంబోకులను వారికి అవసరం వచ్చినప్పుడు మాత్రమే evict చేయడం జరుగుతుంది. అలా కాకుండా ప్రభుత్వానికి అవసరం లేకుండానే eviction నోటీసు లిచ్చారు. ఇతరత్రా ఇంకేమయినా కారణాలున్నాయేమో చెప్తారా?

The Hon. Sri K. KOTI REDDI — దీని విషయమైఇంకా సరైన information రాలేదు. Information కోసం, full details కోసం అడిగానని చెప్పాను. Details వచ్చిన

వెంటనే చెప్తాను అసలు ఈ పోరంబోకు రైల్వేస్టేషనుకు ఆను కొని ఉన్నదని చెప్పి ఏవో కారణాలు వ్రాశారు. అయినా information కోసం details ను పంపమని అడిగాను. Details వచ్చిన తరువాత చెప్తాను.

*Starting of a School of Indian Medicine in the State*

*479 Q- Sri P. RANGA REDDI - Will the Hon' the Minister for Planning and Public Health be pleased to state

(a) whether the Government have decided to start a school of Indian Medicine in this State, and

(b) if so, when and where the Government propose to locate the School?

The Hon. Sri D. SANJIVAYYA —

(a) The Government have decided in principle to start a school.

(b) The matter is under consideration.

*Budget Estimates of Land Revenue for Andhra State*

*480 Q- Sri K. KRISHNA RAO — Will the Hon. the Minister for Land Revenue be pleased to state how it happened that when as per statement No. 10 of the Report of the Settlement of Land Revenue for Fasli 1361, on page 36, the total receipts under Land Revenue for all Andhra Districts together with the whole of Bellary District for Fasli 1361, amounted to Rs. 444.28 lakhs, credit was taken for Rs. 370 lakhs for six months in the Detailed Budget Estimates of revenue, under VII, Land Revenue on page 2 for the second six months of 1953-54 as presented to the Andhra Assembly.

The Hon. Sri K. KOTI REDDI — As nearly four-fifths of the kist period falls during the 2nd six months period of the year, the estimate of receipts for that period was worked out accordingly, and credit was taken for Rs. 370 lakhs.

Sri K. KRISHNA RAO — అయితే 6 నెలల budget లో 12 లక్షలుండి రెండూ చేరి 54-55 accounts లో 4 కోట్ల 79 లక్షలు ఎట్లా అవుతూందండి ?

The Hon. Sri K. KOTI REDDI —Budget prepare చేసేముందు Revenue Board వారు approximate గా Composite State మొత్తంలో అర్థం వుంటుందని ఆంధ్ర రాష్ట్రానికి దగ్గర దగ్గరిగా 6 7 proportion లో తయారు చేశారు. అయితే యీ 6 నెలల క్రింద వసూలయిన మొత్తం అక్టోబరు నెలనుంచి ఎక్కువ వసూలు అవుతుంది.

Sri K. KRISHNA RAO — Sales tax క్రింద కూడా ఆ విధంగానే చేశారా ?

The Hon. Sri K. KOTI REDDI.— Sales Tax విషయం వేరు. Land Revenue ఒక half-year లో హెచ్చు collection అవుతుంది.

Sri C. V. K. RAO — 53 54 సంవత్సరములో 6 నెలలకు 3 కోట్ల 70 లక్షల రూపాయలు అని అన్నారు. తరువాత 54-55 సంవత్సరానికి 4 కోట్ల 75 లక్షలు అన్నారు. ఇది approximate అన్నారు. Approximate అనుకొన్నట్లయితే రెండోసారి బడ్జెటు వచ్చినప్పుడు కనీసము 6 కోట్లన్నా వచ్చివుండాలి దీనిని పరిశీలించ డానికి శ్రద్ధతీసుకుంటారా ?

The Hon Sri K. KOTI REDDI :— C. V. K. రావు గారుకూడా యీ విధంగా అడుగుతున్నారంటే నాకు ఆశ్చర్యంగా వుంది. సంవత్సరానికి వసూలు double అవుతుందని ఏ విధంగా అనుకుంటారు ?

Sri C. V. K. RAO :— లెక్కలు సులువుగా తేల్చేశారు !

The Hon. Sri K. KOTI REDDI :— ఇది collection కాబట్టి first half లో అయినంతకంటె second half లో ఎక్కువ కావచ్చు. 6 : 7 proportion లో అంకెలు తయారయినవని యిదివరకే చెప్పాను.

*Schemes under five year plan in Andhra.*

*470 Q- Sri G. C. KONDAYYA :— Will the Hon the Minister for Planning and Public Health be pleased to state:

(a) the amount to be spent under 'Five Year Plan' in Andhra, and the details of the amount;

(b) the amount to be spent in Nellore District, and the details of the amount,

(c) whether the Nandikonda Project is included in the Five Year Plan;

(d) whether the Andhra Government recommended 'Somasila Dam' on Pennar River as a part of 'Nandikonda' project for the benefit of Nellore District, and

(e) whether the Government are aware that the Madras Engineers have taken 'Nandikonda' right channel in a very low level which covers about 3½ lakhs of acres out of its use in Nellore District?

The Hon. Sri. D. SANJIVAYYA —

(a) According to the tentative break up of the Five Year Plan for Andhra, the total estimated cost of the schemes in the Plan is Rs 51 38 crores. The details for the amount are—

| | | Five years total 1951-56 (Rs. in lakhs.) |
|---|---|---|
| Agriculture. | .... | 661.38 |
| Veterinary and Animal Husbandry. | .... | 49.13 |
| Dairying and Milk Supply. | .... | 15.23 |
| Forests. | .... | 12.22 |
| Co-operation. | .... | 50.00 |
| Fisheries. | .... | 23.43 |
| Rural Development. | .... | 95.27 |
| Irrigation Projects. | .... | 996.00 |
| Power Projects. | .... | 1,720.00 |
| Cottage Industry. | .... | 46.34 |
| Other Industries. | .... | 48.83 |
| Roads. | .... | 248.36 |
| Education. | .... | 291.46 |
| Medical. | .... | 115.59 |
| Public Health. | .... | 483.04 |
| Housing. | .... | 112.92 |
| Amelieration of Backward Classes | .... | 160.59 |
| | Total | 5,137.79 |

(b) The Five Year Plan is not drawn up districtwise and no specific amount is allocated to the Nellore district. A sum of Rs. 1,29 100/- has been allocated to this District for drawing up schemes under the local development works programme during 1953-54. However the following schemes in the State Plan will benefit Nellore district only.

(1) Rallapad Irrigation Scheme-Second stage.

(2) Establishment of block Glass plant at Gudur.

(3) Vattembedu Salvage Scheme

(c) No, Sir. The question of inclusion of the Nandikonda Project in the Plan is under consideration.

(d) No, Sir, The Somasila Dam scheme is not a part of the Nandikonda Project. The question of inclusion of the Somasila dam in the Plan is also under consideration.

(e) Yes, Sir. The change in the alignment is found necessary on technical grounds. The irrigable area that would be left out of irrigation by this change in alignment is only 30,000 acres both in the Nellore and Guntur districts.

Sri G. C. KONDAYYA:— ఇతర ప్రాజెక్టులు ఎన్ని యీ రాష్ట్రం తాలూకువి Five year plan లో వున్నవి ?

The Hon. Sri D SANJIVAYYA:— Notice, Sir.

Sri K. V. RAMESAM:— విశాఖపట్నం జిల్లాలోని ఏ ఏ ప్రాజెక్టులు Five year plan లో చేర్చారో వివరాలు చెబుతారా ?

The Hon. Sri D. SANJIVAYYA:— ఇంతకు ముందు చెప్పినట్లు districtwise గా వివరాలు యివ్వబడలేదు. కావలసినట్లయితే ప్రత్యేక ప్రశ్న వేస్తే వివరాలు జిల్లాలవారీగా యివ్వడానికి అవకాశం వుంటుంది.

Sri K. GOVINDA RAO:— పంచవర్ష ప్రణాళికలో వంశధారా ప్రాజెక్టు include చేశారా ? Include చేయడానికి ఆలోచన ఏ దశలో వున్నది ?

The Hon. Sri D. SANJIVAYYA — ఆలోచనా దశలో వున్నది.

Sri G. C. KONDAYYA — Central Government అడిగినపుడు ఏ ప్రాజెక్టులు ఏ పద్ధతిలో సూచించారు ? Central Government అంగీకరించిందా ?

The Hon. Sri D. SANJIVAYYA — ఏ ప్రాజెక్టులు advantageous గా వుంటాయో పరీక్షించి కేంద్ర ప్రభుత్వం, Planning Commission రాష్ట్రప్రభుత్వం కలసి నిర్ణయిస్తారు.

Sri P. PUNDARIKAKSHACHARYULU — Five Year Plan ఖర్చు 50 కోట్లు అవుతుందని శెలవిచ్చారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం ఎంతఖర్చు భరిస్తుంది ? కేంద్ర ప్రభుత్వం ఎంత ఖర్చు భరిస్తుంది ?

The Hon. Sri D. SANJIVAIAH — Details అన్నికూడా నా దగ్గర లేవు. ప్రత్యేకమైన ప్రశ్న వేస్తే details తెప్పించి యిస్తాను.

Sri VAVILALA GOPALAKRISHNAIAH.- వివరాలు గురించి చాలా ప్రశ్నలు వస్తున్నాయి. ఈ ప్రశ్న రేపటికి వాయిదా వేస్తే details ఇవ్వడానికి అవకాశం వుంటుంది. అట్లా కాకపోతే ఇంకా ఎక్కువ supplementary questions వేయవలసి వుంటుంది.

The Hon. Sri D. SANJIVAYYA :— Secretariat ఇక్కడ లేదు కాబట్టి కావలసిన information తరువాత వచ్చే Session లో యిస్తాను. నాకు జాబు వ్రాస్తే details తెలియచేస్తాను.

Sri R. SIDDANNA GOWD :— అధ్యక్షా, అన్ని జిల్లాల అభివృద్ధిని దృష్టిలో వుంచుకుని ప్రభుత్వంవారు సరైన ప్రాజెక్టులు నిర్ణయిస్తారా ?

The Hon. Sri D. SANJIVAYYA :— అది Second Five Year plan లో చేయాలని వుద్దేశము.

Sri M. HANUMANTHA RAO :— నందికొండ ప్రాజెక్టు consideration ఆలశ్యం కావడానికి detailed investigation

తాలూకు వివరాలు పంపకపోవడం అని తెలుస్తున్నది. దానికి ఏమి సమాధానం చెబుతారు ?

The Hon. Sri N. SANJEEVA REDDI — ఎక్కడనుంచి వస్తాయో నాకు అర్థం కావడంలేదు. Details అన్నీ మొదట తయారుచేసి యిచ్చారు నేను ఆంధ్ర ప్రభుత్వం తరపున ఢిల్లీ వెళ్ళినప్పుడు ఢిల్లీ ప్రభుత్వానికి అందచేశాను కాని యింకా ఏవో కాగితాలు అందలేదని పంపలేదని పత్రికలలో ప్రచారం జరుగుతూ వున్నది. ఏమైనా యింకా పంపలేదని తోస్తే మమ్ములను అడిగితే తప్పకుండా పంపిస్తాం అఖిలభారత ప్రభుత్వంకు కావలసిన కాగితాలు ఎప్పటి కప్పుడే పంపిస్తాం. ఏ వసతులు కావలిస్తే అవిచేస్తాం. జవాబుదారీ లేకుండా బజారు వాళ్ళమాదిరి కాకుండా మా మిత్రులు, శాసనసభ్యులు బాధ్యతగా వుండాలని ప్రార్థిస్తున్నాను.

Sri M. VEERABHADRAM :— మంత్రిగారు వంశధారా ప్రాజక్టు ఆలోచనలో ఉన్నదన్నారు. ఇది పంచవర్ష ప్రణాళికలో చేర్పించడానికి ఆలోచిస్తున్నారా? మినహాయించుటకు ఆలోచిస్తున్నారా?

The Hon. Sri N. SANJEEVA REDDI — Investigation కు special division వేశాం. వారు మూడు స్థలాలలో investigation పూర్తిచేశారు కొద్దిరోజులలో రిపోర్టు పంపుతామని చెప్పారు. వారు పంపినతరువాత decision తీసుకుని అఖిలభారత ప్రభుత్వానికి పంపుతాము. కాని detailed investigation గురించి రిపోర్టు పంపడం లేదు. కొద్దిరోజులలో, అంటేరెండుమూడు నెలలలోపూర్తిగా వివరాలుపంపగల్గుతాము.

Sri K. SUBBA REDDI :— నందికొండ ప్రాజక్టు విషయమై detailed investigation report పంపుతామన్నారు. ఎప్పుడు పంపుతారో అది చేర్పించుటకు ఆంధ్రప్రభుత్వం ఏమి ప్రయత్నాలు చేసినది, ఎంతఖర్చు చేస్తారో శెలవిస్తారా ?

The Hon. Sri N. SANJEEVA REDDI :— సెలవిస్తే మాత్రం మీరు ఒప్పుకునేటట్లున్నారా ? ఐనప్పటికీ సెలవిస్తాను. ఆంధ్రరాష్ట్రం వచ్చిన తరువాత నందికొండ అంటున్నాం. ఇతర project ల విషయంలోకూడా అంటున్నాం. కాని నందికొండవల్ల

ఇంకా అదనంగా కొన్ని ఎకరాలకు నీరు పారుతుందని, హైదరాబాదు ప్రభుత్వం ఒత్తిడి తేవడంతో, ఒక నిశ్చిత అభిప్రాయం ఏర్పడింది. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తోడనే మన Chief Engineer గారికి joint report అందజేయాలని చెప్పినాము. గడిచిన నెల, అంటే April నెలాఖరులో, ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వానికి వారు ఒకరిపోర్టు submit చేశారు. ఈ report ప్రభుత్వాని కందిన రెండుమూడు రోజులలోపున కాంగ్రెసు వర్కింగు కమిటీకి మిగతా కార్యక్రమాలకు నేను ఢిల్లీ పోవడం తటస్థించినది. మరీ ఆలస్యమవుతుందని Chief Engineer గారిని ఢిల్లీకి రప్పించుకుని నేను ఖుద్దునపోయి ఢిల్లీ ప్రభుత్వానికి రిపోర్టు అందచేశాను. నేను ఢిల్లీలో 3 వ తేదీ నుంచి 6 వ తేదీవరకూ నాలుగు రోజులున్నాను. ఏప్రిల్ నెలలో ప్రత్యేకంగా నేను ఖుద్దున ఢిల్లీ ప్రభుత్వానికి ఇచ్చిన report తప్ప ఇంకకంపవలసినది ఏమీలేదు.

Sri S. NARAYANAPPA — ఈ ప్రథమ పంచవర్ష ప్రణాళికలో చేర్చేవిషయంలో నందికొండ ప్రాజక్టు విషయం మాత్రం సెలవిస్తూ, రాయలసీమయొక్క మప్రాంతం కాబట్టి ఆ ప్రాంతంలో అన్నివిధాలా ప్రాధాన్యం వహించిన తుంగభద్రా ఎగువకాలువ విషయం మంత్రిగారు సెలవివ్వలేదు. ప్రథమపంచవర్ష ప్రణాళికలో తుంగభద్రఎగువ కాలువను చేర్పించవలసినదిగా ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం సిఫార్సుచేసినట్లు ఇదివరలో సెలవిచ్చారు. Planning Commission వారు ఏమైనా చెప్పారా, వారి వద్దనుంచి బదులు ఏమైనా వచ్చినదా, దానిపై ప్రభుత్వం వారి సిఫారసు ఏమయివున్నది వివరించమని డిప్యూటీ ముఖ్యమంత్రిగారిని ప్రశ్నించుచున్నాను ?

The Hon. Sri N. SANJEEVA REDDI:—తుంగభద్రా హైలెవల్ ఛానల్ విషయంకూడా ఆ రిపోర్టులో అందజేశాను. ఈ high level channel శీఘ్రంగా తీసుకుని ముగించాలంటే మన ఎసెంబ్లీ నిశ్చయంగా అభిప్రాయం ఇస్తే తీసుకొనుటకు అభ్యంతరం ఉండదు. నారాయణప్పగారు మిగిలిన సభ్యులందరూ ఏకీభవిస్తే తీర్మానం పెట్టి వెంటనే తీసుకోవాలని కోరవచ్చును. ఇప్పుడే క్రొత్తకాలువలలోకి నీరు వదలిపెట్టారు. తుంగభద్రాఎగువ కాలువ వెంటనే తీసుకోవాలని తీర్మానం ఆమోదించాలి.

Sri K. V. S. PADMANABHA RAJU — అధ్యక్షా! విశాఖపట్టణం జిల్లాలో 5 స్కీములు Central Government కు మనగవర్నమెంటు recommend చేస్తూ, గంభీరమ్మగడ్డ scheme కూడా recommend చేశామన్నారు. Council of States లో కేంద్రమంత్రి నందాగారు ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం recommend చేసింది. ఐతే విశాఖపట్టణం జిల్లాలో గంభీరంగడ్డ scheme తప్ప మిగతావి recommend చేయలేదన్నారు.

The Hon. Sri N. SANJEEVA REDDI —అన్నీ recommend చేశాం. నందాగారు అన్నీ తీసుకున్నామని చెప్పలేదు పంచవర్ష ప్రణాళి లో చేర్చుటకు 28 scheme లు recommend చేస్తే అందులో 18 మాత్రమే అంగీకరించారు. 10 కోట్ల రూపాయలవిలువగల ప్రాజక్టులు recommend చేస్తే, ఆరుకోట్ల విలువగల project లు మాత్రమే అంగీకరించారు. గంభీరంగడ్డ scheme తో పాటు ఇంకా నాలుగు project లు recommend చేయబడ్డాయి కాని అన్నీ ఇవ్వలేదు. మిగిలినవాటిని కూడా అంగీకరించమని చెప్పటకు నేను, విశ్వనాథంగారు కృషి చేశాం. మనం అడిగినవి వెంటనే ఫలిస్తాయని ఎట్లా అనుకోగలం. వారు ఆలోచించి ఈ సంవత్సరం కాకపోయినా వచ్చే సంవత్సరం లేక ఆ వొచ్చేసంవత్సరం ఐనా sanction చేస్తారని ఆశిస్తున్నాను.

Sri M. HANUMANTHA RAO:— అధ్యక్షా! ఉపముఖ్యమంత్రిగారు నా ప్రశ్న అపార్థం చేసుకున్నారు. నందికొండ ప్రాజక్టును గురించి joint report ఇచ్చిన తరువాత, ఆంధ్రా పార్లమెంటు సభ్యులను కలుసుకుని మాపని ఐనది, ఇంక మీ పని ఉన్నదని సంజీవరెడ్డిగారు చెప్పినట్లు paper లలో చూచాం. అది ఐనతరువాత ఆంధ్రా పార్లమెంటు సభ్యులు కున్వార్ సేనుగారి దగ్గరకు పోయి నందికొండ, గండికోట ప్రాజక్టుల విషయం మీద deputation వెడితే ఆంధ్రా గవర్నమెంటు పంపిన మాట వాస్తవమే కాని detailed investigation కాలేదు! పరిశోధన జరపవలసి యుంటుందని చెప్పారని పత్రికలలో ప్రకటనలు వచ్చాయి. ప్రయోజనమేమీ లేకుండా ఉంటే లోపం కేంద్రప్రభుత్వానిది. వారి సొమ్ము ఏమిపోయింది ఇంకో రెండు సంవత్సరాలు గడిపేస్తే, ఈ పంచ

వర్ష ప్రణాళిక కాలం గడచిపోతుంది అని అనుకుంటున్నారేమో . అందువల్ల అమర్దావడవలసినది వెనుక పడిన ప్రాంత ప్రజలు. మన ప్రభుత్వం చొరవచేసి తీర్మానం తీసుకువస్తే బాగుంటుంది. వెనుక బడిన project ల విషయంకూడా నొక్కి చెప్పవచ్చు.

The Hon. Sri N. SANJEEVA REDDI — హనుమంతరావుగారు చెప్పినది బాగుందని అంగీకరిస్తున్నాను. నేను పార్లమెంటు సభ్యులను meet కావాలని పోలేదు. Report ఇచ్చివస్తూఉన్న సమయంలో దారిలో కలుసుకుని, ఏమైనదని అడిగారు. By accident, gate దగ్గర కలుసుకున్నారు. జరిగిన విషయం చెప్పాను. ఢిల్లీ వెళ్ళినప్పుడు accidental గా జరిగిన సంఘటన ఇది. Report ఇచ్చి వచ్చాను. Detailed investigation అది అంతా పెట్టుకుంటే నీ జీవితంలో కూడా ఏమీ రాదు. చేయగలిగింది చేస్తాము. ఈ ఆరుమాసాలలో చేయగల్గింది చేశాం. ఇంతకంటే ఎక్కువ చేయడానికి బాధ్యులం కాము.

Sri T. NAGI REDDI :— అధ్యక్షా ! సంజీవరెడ్డిగారు చెప్పిన ఈ సమాధానం తరువాత సంజీవరెడ్డిగారు ఆంధ్రప్రజలందరి తరఫునా ఈ ఎసెంబ్లీ తరఫునా ఈ project విషమై సంపూర్ణ ఐకమత్యభావం ఉన్నదని కేంద్రప్రభుత్వానికి చెప్పి వెంటనే పంచవర్ష ప్రణాళికలో చేర్పించుటకు ధైర్యంతో ప్రయత్నం చేయవచ్చుననీ, ఆ పద్ధతిలో చేర్పించుటకు అందరి సహకారం తీసుకోవాలని కోరుతున్నాను. ఆ సహకారంతోనే ఏదైనా సాధించగలం.

The Hon. Sri N. SANJEEVA REDDI :— I thank the Leader of the Opposition for his assurance of co-operation.

Sri C. SUBBARAYUDU :— మూడు నాలుగు లక్షల ఎకరములు సదుపాయం పొందే అవకాశం పోయింది. సిద్ధేశ్వరం ప్రాజెక్టుతో నెల్లూరు జిల్లాలో సాగు అవడానికి అవకాశం ఉంది. ఇది ఏమైనా పరిశోధన చేయించుతారా ? ఇందుకు ప్రభుత్వం పూనుకొంటుందా ?

The Hon. Sri N. SANJEEVA REDDI :— ఇది అంతా ఆలోచించి చేసినారు. మూడు నెల్లు, తరువాత ఇంజనీర్లుగారిని

ఒప్పించ కలిగితే తప్పక అంగీకరించుటకు సిద్ధముగ ఉన్నాను. ఇప్పటికిప్పుడే సమాధానం చెప్పలేను.

Sri T. LAKSHMINARAYANA REDDI.—ప్రతి దినము కొన్ని ప్రశ్నలను వదలి పెట్టితే వానిని మీరు మళ్ళీ వ్రాసికొన వలసి వస్తుంది.

Mr. SPEAKER.— Question hour over. All other questions not answered to-day will go to to-morrow. No fresh agenda will be issued.

ఈ వేళ వేయ వలసిన ప్రశ్నలను రేపటికి వేసినాను.

*II, Prohibition Enquiry Committee Report*

Sri PILLALAMARRI VENKATESWARLU :— రామమూర్తికమిటీ రిపోర్టును చర్చించుటకు ప్రభుత్వం ఒకరోజు fix చేయడానికి అంగీకరిస్తుందా ?

The Hon. Sri N. SANJEEVA REDDI :— ప్రభుత్వానికి కొద్దిగ వ్యవధి ఇవ్వవలెనని చెప్పుతూఉన్నాను.

Sri PILLALAMARRI VENKATESWARLU :— ఫలానారోజు దీనిని చర్చించుతాము అని నిర్ణయించుకోవలసిన అవసరం వుంది. అది ఒకటిమాత్రమే ప్రభుత్వాన్ని అడుగుతూఉన్నాను. రామమూర్తి కమిటీ రిపోర్టును చర్చించుటకు మూడు నెలల క్రిందనే అవకాశము ఇస్తామని చెప్పారు. అయితే ప్రభుత్వం ఆ విషయాన్ని పట్టించుకోకుండా ఉన్నది. ఈ చిన్నచిన్న విషయాలపై ప్రభుత్వ అభిప్రాయాన్ని ఎందుకు చెప్పకూడదో అర్థము అగుటలేదు. ఫలానా రోజున చర్చించబోతూ ఉన్నామని చెప్పవలెను.

The Hon. Sri N. SANJEEVA REDDI :—ఇపుడు నేను ఈవిషయం discuss చేయ దంలేదు. ప్రభుత్వం ఈవిషయంలో ఒక నిర్ణయానికివస్తే బాగాఉంటుంది. ఆ తరువాత/ప్రభుత్వం ఏదైనా మాట చెప్పితే ఉపయోగంగా, ఉంటుంది. ప్రభుత్వ నిర్ణయం లేకుండా మేము discuss చేస్తామంటే ప్రయోజనంలేదు. ప్రభుత్వం ఆలోచించిన తరువాత discuss చేస్తామనిఅన్నాము. ఇందువల్ల మీ హక్కులకు ఏమిభంగము కలుగదు. Speaker గారు మీ అధికారములను రక్షించుతారు.

Sri T. NAGI REDDI.— అధ్యక్షా, ఇప్పుడు వచ్చినప్రశ్న ఏమంటే, రామమూర్తి కమిటీ రిపోర్టును చర్చించుటకు తప్పకుండా ఒకరోజు కేటాయించుతామని చెప్పారు. మంత్రిగారి ప్రారంభ ఉపన్యాసములోను, అంత్య ఉపన్యాసములోను ఈ సంగతి చెప్పారు. అప్పుడే కొన్ని ప్రశ్నలు వచ్చాయి. వాటికి సమాధానాలుకూడా చెప్పబడ్డాయి. కాని ఈ దినానికి ఎటువంటి నిర్ణయము తీసుకొనక ఈ సెషన్ను పూర్తి అయ్యేలోపల ప్రభుత్వం దీనిని చర్చించుటకు ఒక దినము కేటాయించుతుంది అనే రూఢి అయిన విశ్వాసము మాకు లేకుండా పోయింది. కేటాయించుతాము అని హామీ ఇవ్వమని ప్రభుత్వాన్ని కోరుతూ ఉన్నాను.

The Hon. Sri N. SANJEEVA REDDI —Cabinet discuss చేసి, decide చేసేవరకు off - hand గా జవాబు ఇవ్వలేను.

Sri T. NAGI REDDI.— గతసమావేశంలో ఒకరోజు కేటాయించుతామని మంత్రిగారు చెప్పిన సందర్భంలో అందరు మంత్రులు అక్కడ ఉన్నారు. ఆ దినము కేటాయించుతాము అని చెప్పిన కారణము చేతనే, ఒక రోజు కేటాయింప బడుతుందికదా అని cut motion కు అనుకూలంగా కొందరు వోటుచేయక పోవడం అందరం ఎరుగుదుము. చర్చకు తీసుకొని రావచ్చునా, రాకూడదా అన్న సంగతి కాబినెట్ చర్చించడానికి అవకాశంలేదు. అది మెంబర్సుయొక్క rights కు భంగమని చెప్తుతూ ఉన్నాను. మంత్రులు ఇచ్చిన వాగ్దానములను నిలపెట్టుకొనుటకు ఒక దినము కేటాయించి తీరవలెను అని కోరుతున్నాను. ప్రభుత్వం దానినిగురించి దీర్ఘంగా ఆలోచించాలని, చేసిన వాగ్దానమును భగ్నపరచుకొనడం ప్రమాదకర పరిస్థితులకు దారితీస్తున్నది అని కూడా విజ్ఞప్తి చేస్తూయున్నాను.

Mr. SPEAKER:—So far as the Chair is concerned, it is prepared to give every opportunity and facility for discussion. With respect to the question asked by the Hon. Leader of the Opposition nothing can be done, for there is nothing more to be done by the Chair under procedure. Such steps as the rules of procedure allow, I will allow. What can I do now? I cannot compel them to do anything.

Sri T. NAGI REDDI — ఈ అసెంబ్లీ సమావేశం పూర్తి అయ్యేలోపల ఈ విషయము చర్చించుటకు ప్రభుత్వం పూర్తిగ అవకాశం ఇస్తుంది అనే హామీ కావలెను. ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకొని మాకు అవకాశం ఇవ్వడం అవసరం. మీరు మీ వాగ్దానములను నిలబెట్టుకొనకపోతే దానిమీద ఏమిచర్య తీసుకొనవలెనో ఆలోచించడానికి వీలు ఉంటుంది. మాకుకూడ ఒక shadow cabinet వుంది. అందులో మేము ఆలోచించుకొనవలెను.

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO. — కేబినెట్ దీని విషయంలో ఒక నిర్ణయానికి యింకా రాలేదని. శ్రీ సంజీవరెడ్డిగారు యిప్పుడే చెప్పారు క్రిందట శాసనసభలో దీనిని గురించి చర్చించటానికి అవకాశం యిస్తామని చెప్పారు. వచ్చే session అని చెప్పారు. కొంచెము అది మానండని కోరుతున్నాను.

Sri T. NAGI REDDI — అందరము లాయర్లము కాదు. మంత్రిగారు law point గా మాట్లాడారు. దానిలో అర్థము ఏమిటో తెలియటంలేదు. నేనూ Law చదువుతూ మానివేశాను. కనుక లీగల్ గా నాకు తప్పుకునే పద్ధతి తెలియదు. వచ్చే వార్షిక సమావేశములో, రామమూర్తి కమిటీ రిపోర్టుమీద ఒకరోజు చర్చకు అవకాశమిస్తామని చెప్పారు. వచ్చే Session అనీ sittings అని పదాలలోని గూఢార్థాలను గురించి తర్జన భర్జనలు చేయుటం అనవసరం. వచ్చే సమావేశములో దీనిని గురించి చర్చజరిపించాలని అందరము అనుకున్న విషయము. మంత్రిగారు గూడ అన్నారు. ఈ దినం కాకపోతే, రేపైనా దానిని గురించి ఒకనిర్ణయం చేయుట అవసరం. అసలు ఈ సమావేశము యొక్క కార్యక్రమము ఏమిటి ? దీనిని ఎట్లాఅమలు చేయదలచు కున్నారు. ఈ విషయమును గురించి, యిక్కడ ఒక ఖచ్చితమైన statement ను యివ్వమని కోరు తున్నాను. అట్లా ప్రభుత్వం ఒక నిర్ణయం చేయకపోతే. దీని మీద మేము ఏమి చేయువలయునో, ఆలోచించుకోవలసి వుంటుంది.

Sri RAJA SAGI SURYANARAYANA RAJU :— క్రిందటసారి సమావేశములో మంత్రిగారు తెలవిస్తూ యీ ఎక్సైజ్ డిమాండు మీద, యిది అమలు జరిపినా, అమలు జరపకపోయినా, దీని మీద డబ్బు ఖర్చు పెట్టాలి, అందుచేత యీ demand ను pass చేయ వలసిందని చెప్పుచూ, వచ్చే సమావేశములో, యీ రామమూర్తి

కమిటీని గురించి చర్చించటానికి ఏర్పాటు చేస్తామని చెప్పిన మీదట, మా పార్టీవారు ప్రభుత్వం తరఫున ఓటు వేసి, అప్పుడు ఆ demand ను, pass చేయించాము. ఆ ప్రామిస్‌ను నిలబెట్టుకోవలసినదిగా కోరుతున్నాను వచ్చే session లో యిది తప్పక చర్చకు వస్తుందని అన్నారు. ఆ విధంగా అన్నమాటను నిలబెట్టుకోకపోతే, రిజైన్ చేసి వెళ్ళవలసి వుంటుంది.

Sri M. R. APPA RAO —Shadow Cabinet అంటే ఎవరో చెప్పుతారా ?

Sri T. NAGI REDDI — ఈ వైపునుండి, ఆ వైపు వరకు.

Sri PILLALAMARRI VENKATESWARLU :— ఇంకో విషయం. నీరానుగురించి మంత్రిగారు ఒక statement ఇచ్చారు. కాని తరువాత దీనివిషయమై ఏమైనా రూల్సు చేశారా? ఏ ప్రకారం రాష్ట్రవ్యాప్తముగా ఈ స్కీమును అమలు చేయదలచుకున్నదీ, రూల్సుగాని, రెగ్యులేషన్సుగాని ఏమీలేవు. నీరా విషయములో ఏమైనా రూల్సు frame చేశారా ? దీని గురించి సభ్యులకుగాని, ప్రజలకుగాని ఏమీ తెలియటంలేదు. కాబట్టి దీనిని గురించి ఖచ్చితమైన నిర్ణయం ఏవిధముగా అమలు జరగవలసినదీ మంత్రిగారు చెప్పవలసినదిగా కోరుతున్నాను.

Mr. SPEAKER - Government have chosen to give some reply or other. I request the Opposition to take as much information as possible as the procedure provides. But I cannot make this now a regular subject of discussion.

Sri V. SRI KRISHNA .— ప్రొహిబిషన్ గురించి రామమూర్తి కమిటీని వేశారు. వారి రిపోర్టు వచ్చినతరువాత దానిని శాసన సభలో చర్చకు తీసుకొనివస్తామని చెప్పారు. ఇది వర్షాలో పోయే సందర్భములో మంత్రులు రాజీనామా యిస్తామని చెప్పుతున్నారు. - ఈ బెదిరింపులు చేయకుండా ప్రభుత్వం యీ రామమూర్తి కమిటీనిగురించి చర్చించటానికి ఒక date ను నిర్ణయించాలని చెప్పుతున్నాను.

The Hon. Sri N. SANJEEVA REDDI :— ఒకసారి ఆ మాట చెప్పినతరువాత మళ్ళీ దానినిగురించి అడిగినందున ప్రయోజనం లేదు.

*Adjournment motions*

Mr. SPEAKER — The climate of Vizagapatam seems to be conducive for adjournment motions.

*1. Closure of schools in Visakhapatnam district*

Sri K. GOVINDA RAO — Sir, my adjournment motion runs as follows

I beg to move that the House be adjourned to discuss a definite matter of urgent public importance, namely, the situation arising from the recent order of the Government to close down all the newly-started high schools in Visakhapatnam district."

నా Adjournment motion ను గురించి మాట్లాడు తున్నాను. విశాఖపట్నం జిల్లాలో క్రొత్తగా ప్రారంభింప బడినటువంటి ఏడు High Schools ను, ప్రభుత్వం మూసి వేయదలచినట్లుగా తెలుస్తున్నది. అసలు విశాఖపట్నంజిల్లా విద్యావిషయంలో, చాలావెనుకబడియున్నది. అటువంటి సందర్భంలో, వున్న 30 high schools లోను 7 high schools ను మూసివేయ వలసిన పరిస్థితి ఏర్పడినదంటే ఇదిచాలా తీవ్రమైన విషయమని చెప్తున్నాను. అనేకమంది విద్యార్థులకు విద్యాసౌకర్యములు పోవటమే గాకుండా, ఉపాధ్యాయులకు గూడ వుద్యోగములు పోయి నిరుద్యోగ సమస్య ఏర్పడుతుంది. ప్రభుత్వం చేసిన వుత్తరవుల ప్రకారం యిది జరుగుతున్నదని తెలుస్తున్నది. ఇది చాలా తీవ్రమైన సమస్య. ప్రజలందరికీ సంబంధించిన సమస్య. విశాఖపట్నం జిల్లాను ఎంతో అభివృద్ధి చేస్తున్నామని చెబుతూ ఆ ప్రాంతములో యిటువంటి పరిస్థితులను తీసుకొని రావటం మంచిది గాదని చెప్తున్నాను. కాబట్టి ఇది చాలా అవసరమైన విషయము గనుక యీ adjournment motion ను admit చేయవలసినదిగా కోరుతున్నాను.

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO:— ఆర్థిక మాంద్యమువల్ల నైతేనేమి మరి ఇతర పరిస్థితులవల్ల నైతేనేమి, కొన్ని high schools ను close చేయవలసిన అవసరం వచ్చింది. అందువల్ల, ఆ డిపార్టుమెంటువారు ఆలోచించి ఈ నిర్ణయానికి వచ్చారు. అయినప్పటికీ దీనిని గురించి చర్చించుటకు, మంత్రివర్గం, నిర్ణయించింది. ఆ నిర్ణయా

తేలేవరకు యిదమిద్ధమని చెప్పలేము. ఎవ్వరికీ నష్టము లేకుండా వుండేలాగున చేస్తామని చెప్పుతున్నాను. కాబట్టి ఈ adjournment motion ను ఉపసంహరించుకో వలసినదిగా కోరు తున్నాను.

Mr. SPEAKER — In view of the answer of the Government there seems to be no further action necessary.

Sri K. GOVINDA RAO .— ఈ High Schools మూసి వేయమని పేమీ యిస్తే, యీ motion ను ఉపసంహ రించుకోటానికి నాకు ఏమీ అభ్యంతరము లేదు. దీనిమీద స్పష్టమైన ప్రకటన చేయవలసినదిగా కోరుతున్నాను.

Mr. SPEAKER —Whether the finances are such slender or not, the Hon Minister says Government are going to consider this point, and so, no further action seems necessary now.

*2 Communists beating a student in Masulipatam meeting.*

Sri B. KRISHNAMURTY RAO —Sir, I beg to move that the business of the House be adjourned to discuss an urgent matter of public importance, to discuss the incident on 1st may 1954 at Masulipatam, when an Hon. Member of this House, namely, Sri Pillalamarri Venkateswarlu, directed his followers to beat a student, who put questions to him, while addressing a public meeting which resulted in the actual beating of the student with sticks by Communists, and the failure of the Government to maintain law and order.

Sri T. NAGI REDDI :— ఈ విషయములో మా పార్టీ తరఫున మాట్లాడవలసి యున్నది గనుక, దీన్ని discuss చేసేందుకు తప్పక అవకాశ మివ్వవలసిందని కోరుతున్నాను. Meetings ఏ విధంగా కాంగ్రెస్ వాదులచే disturb చేయబడుచున్నాయి, ఎవరిచేత disturb చేయబడుతున్నదో ఇవన్నీ చర్చించడానికిగాను, కాంగ్రెసు వాదులలో ఒక రైన కృష్ణమూర్తి రావుగారు తీసుకువచ్చినయీ adjournment motion చర్చించడానికి ఒక గంటసేపు కేటాయిస్తే బాగుంటుందనే దానిని నేను తప్పకుండా అంగీకరిస్తున్నాను.

Sri B. KRISHNAMURTHY RAO — నేను తీర్మానాన్ని చదివాను. ఆ తీర్మానాన్ని అధ్యక్షులవారు అనుమతించారో లేదో చెప్పవలసి యున్నది దాన్ని అనుమతించడానికి ముందే ప్రతిపక్ష నాయకుడైన నాగిరెడ్డిగారు, ముఖ్యమంత్రికి సరిసమానమైనటువంటి వారు, rules ను వ్యతిరేకించి అధ్యక్షులు దీనిపైన రూలింగు ఇవ్వడానికి ముందే తన explanation ఇవ్వడం సబబు కాదు. ఇప్పుడు నా తీర్మానాన్ని అనుమతించారా లేదో తెలియజేయ వలసినదని కోరుతున్నాను.

Mr. SPEAKER ,— ఇది urgent matter of public importance కాదని కొట్టివేశాను.

Sri B. KRISHNAMURTHY RAO — గత సమావేశములో, కర్నూలు జిల్లాలో ఒకచోట సమావేశానికి హనుమంతరావు గారు వెళ్ళినప్పుడు వారిని కాంగ్రెసువాళ్ళు ఎవరో కొట్టినారని చెప్పి ఒక తీర్మానం తీసుకొనిరాగా ఆ తీర్మానాన్ని చర్చకు పెట్టారు. అదే విధంగా ఈనాడు శాసనసభ్యులలో ఒకరైన వెంకటేశ్వరులు గారు తన శిష్యులకు ఉత్తర్వులిచ్చి ఒక student ను Masulipatnam లో కర్రలతో కొట్టించారు అతడు Masulipatnam Hospital లో treatment తీసుకొంటున్నాడు. ఈ విధంగా చేయడం చాలా అన్యాయం. కనుక ఈ తీర్మానాన్ని కూడ చర్చకు పెట్టవలసిందని కోరుతున్నాను.

Mr. SPEAKER — The hon. Member will please take bis seat. హనుమంతరావుగారి adjournment motion కు leave ఇచ్చానని, కనుక దీనికి మాత్రము ఎందుకు ఇవ్వకూడదని అంటున్నారు. అప్పుడు దాన్ని special circumstances లో allow చేశాను. The person who was aggrieved or who was involved was an M. L. A. himself.

I do not think a prima facie case has been made out. If it had been a M. L. A. who had been beaten, perhaps I would have admitted the motion. Here, it is only a private individual.

Sri T. NAGI REDDI:— ఈ విషయంలో ప్రతిపక్ష సభ్యుల పైన నేరారోపణ చేశారు గనుక, దానిమీద మాట్లాడవలసిన అవసరమున్నది. అందుచేత, ఈ తీర్మానాన్ని allow చేస్తూ చర్చకు అవకాశ మివ్వవలెనని కోరుతున్నాను. హనుమంతరావుగారి విషయమై

చెప్పారు. ఆనాడు meeting లో meeting ను disturb చేయవద్దు, ఇదితగదు అని అరగంటసేపు బతిమాలినా కూడ మా మీద దాడీచేసికొట్టడం జరిగింది. ప్రతి మీటింగులోను ఈ విధంగా చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. West Godavari జిల్లాలో వారు మీటింగులో disturb చేయాలని ప్రయత్నం చేసినారు. మాశాంతిని test చేస్తున్నారు. శాంతిగా ఉండటానికి కూడా కొంత limit ఉంటుంది. కనుక దీన్ని వివరంగా చెప్పుకోడానికి ఈ తీర్మానాన్ని మీరు rule out చేసినప్పటికి కూడ దీనిని పునరాలోచించి ఒక అరగంటసేపు చర్చపెట్టాలని మిమ్ములను ప్రార్థిస్తున్నాను. అప్పుడు నిజానిజాలు బయట పడతాయి. ఎవరిది తప్పో ప్రపంచానికి చెప్పుకోడానికి అవకాశముంటున్నది. కనుక యీ adjournment motion ను accept చేయాలని ఇదివరకే దానిని తిరస్కరించినప్పటికిని మరల పునరాలోచించి అనుమతివ్వవలెనని కోరుచున్నాను.

Sri RAJA SAGI SURYANARAYANA RAJU — ఈ పార్టీలు, ఎవరెవరు ఏమిచేసింది నిజనిజాలు తెలుస్తాయి కాబట్టి, చర్చకు అవకాశం ఇవ్వవలసిందని కోరుతున్నాను.

The Hon. Sri N. SANJEEVA REDDI.— ఎవరు ఏమి చెప్పుకోదలచింది, ఎవరికివారు ఎప్పుడో చెప్పుకొన్నారు. కనుక దీనిని మరల అరగంటసేపు మాట్లాడినా, ఎంతసేపు మాట్లాడినా ప్రయోజనమేమి ఉండదు. కనుక దీనిపైన ప్రత్యేకముగా చర్చ అనవసరమను కొంటాను.

Mr. SPEAKER— ఇరుపక్షంవారు చర్చ అవసరమని చెప్పినా కూడ నేను రూల్సుప్రకారం సభ నిర్వహించాలి.

I hold that it does not come within the rules and is not an urgent matter of public importance.

Sri K. RAJAGOPALA RAO.— ఈ విషయంలో కేసు పెట్టినట్టుకూడా పత్రికలలో వచ్చింది. కనుక దీన్నిగురించి వివరాలు record లో ఉండకూడదని point of order rule చేస్తున్నాను.

Mr. SPEAKER :— ఇందులో point of order ఏమిలేదు.

Sri PRAGADA KOTAIAH :— Point of order, Sir.

Mr. SPEAKER :— No more points of order.

Sri PRAGADA KOTAIAH:— దయచేసి నేను చెప్పేది వినవలసిందని వినినతరువాత మీరు రూలింగు చేయవచ్చునని కోరుతున్నాను.

*3 Beedi workers strike in Nellore Town*

Sri G. C. KONDAYYA — Sir, I beg to move

that the business of the House be adjourned to discuss the Beedi workers strike in Nellore Town, which is causing great anxiety and agitation in thousand families and the public of Nellore, who are put to this unnecessary anxiety by the selfish motive of the owners of beedi factories in Nellore.

Mr. SPEAKER — I am disallowing it.

*4. Grave situation in Yanam in East Godavari district.*

Sri G. C. KONDAYYA — Sir, I beg to move

that this House stands adjourned to discuss the grave situation that has arisen around 'YANAM' a French enclave in East Godavari District on account of French Government's repressive attitude towards Indian people who are living in Yanam and who desire freedom to merge with Indian Union.

మన East Godavari ప్రజలు అక్కడ French territory లో ఉన్నటువంటి యానామును Indian Union తో merge చేయవలసిందని అడుగుచున్నారు. దీనికి గాను, అక్కడ శాంతియుతంగా meetings జరుపుకోడానికి కూడా వీలులేకుండా, అక్కడి French authorities, వారి పోలీసులను పంపించి దౌర్జన్యం చేయడం జరుగుతున్నదని రోజూ పేపర్లలో చూస్తున్నాము. ఈ పరిస్థితులలో అక్కడ ఉన్న ప్రజల శాంతికి చాలా భంగముగా యున్నది. కనుక ఈ విషయములో మనఆంధ్రప్రభుత్వము ఏమి చేయదలచుకొన్నది, కేంద్రప్రభుత్వానికేమైనా తెలియజేసిందా? అక్కడ శాంతి నెలకొల్పడానికి ఎటువంటి చర్యలు తీసుకొంటుంది, ఇదంతా చర్చించ డానికి గాను అనుమతి నివ్వవలసిందని కోరుతున్నాను.

The Hon. Sri N. SANJEEVA REDDI :— అధ్యక్షా, యానాము French enclave అనేవిషయంలో ఎవరికీ అభి

ప్రాయభేదం లేదు. భారత దేశములో ఉన్న French enclaves అన్నీ కూడా మనలో కలసిపోవాలని అనుకొంటున్నాము. కాని ఈ విషయం గురించి India Government అక్కడ French Government ఏదేదో మాట్లాడుకొంటున్నారు. దాని ఫలితము తెలియదు. ఈ మధ్యన అక్కడ ఆ విషయంలో సత్యాగ్రహాలు చేయడం కూడ జరుగుతూంది. దీంట్లో ఆంధ్ర ప్రభుత్వము చేయగలిగిందేమున్నది. ఈ విధముగా ఆంధ్ర రాష్ట్ర సరిహద్దులోపలవచ్చి తొందర కలుగజేస్తున్నారని అఖిల భారత ప్రభుత్వానికి ఎప్పటి కప్పుడు తెలియ జేస్తున్నాము. అంతకంటె మన ప్రభుత్వము చేయ గలిగిందేమీ లేదు. కేంద్ర ప్రభుత్వము, French Government ఈ విషయంలో సంప్రదించు కొంటున్నారు. కనుక ఈ విషయాన్ని చర్చించడంలో ఏమి లాభమున్నది? ఈ విషయాన్ని ఢిల్లీ ప్రభుత్వానికే వదలి పెట్టడం మంచిది. కనుక ఈ విషయములో చర్చ అనవసర మను కొంటాను.

Sri C. V. K. RAO.—యానాం కాకినాడ తాలూకాలో చేరిన ప్రాంతం. ఇప్పుడు యానాం ఫ్రెంచివారి స్వాధీనములో లేని పరిస్థితి ఏర్పడింది అన్నమాట. ఆ తాలూకాలో యిప్పుడు ఏర్పడిన సందిగ్ధ పరిస్థితులనుబట్టి యీ ప్రభుత్వానికి ఒక బాధ్యత కలుగుతున్నది. కారణమేమిటంటే, ఆ ప్రాంతం అంతయు కూడా రాష్ట్ర ప్రభుత్వముయొక్క బాధ్యత క్రింద వున్నది. గనుక యానాం పరిపాలన విషయములో మన రాష్ట్రములో కలుపుకో టానికి అక్కడి ప్రజలు పూనుకుంటున్నప్పుడు యీ ప్రభుత్వము వారితో సహకరిస్తుందని ఆశిస్తున్నాను.

Mr. SPEAKER.— In view of the statement of the Hon. Minister I am not allowing the adjournment motion.

*5. Notice under Sec. 30 of Police Act.*

Sri M. VEERABHADRAM.— Sir, I beg to move

that this House stands adjourned to discuss a definite matter of urgent public importance namely the situation created by the issue of notices under section 30 of the Police Act V of 1861 to 31 persons including members of this House such as Leader of the

Opposition, Leader of K. L. P., Leader of P. S. P., and the Chief Whip of the Opposition

ప్రభుత్వం సభలు వగైరా అమలులో పెట్టటానికి సర్వసాధారణంగా నోటీసులు జారీ చేయడం జరుగుతుంది. కాని నోటీసు యివ్వవలసినటువంటి పరిస్థితులు ఉన్నవా లేదా అనేది చూడాలి. యిప్పుడు సూపరింటెండెంటు యిచ్చిన నోటీసు మాత్రే రాష్ట్రములో వున్న అన్ని సంఘాలు కూడా 12 వ తేదీన విశాఖపట్టణములో సభలు జరిపి వారందరుకూడా శాసన సభ్యులమీద దాడి చేస్తారనే ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడినవని పోలీసు డిపార్టుమెంట్లు వారే ఆందోళన కలిగించడము జరుగుచున్నది. మీరు రాష్ట్రములో యీ మూలనుంచి ఆ మూలవరకు కొంతమంది వ్యక్తుల మీద జారీచేశారు. ఆ యిచ్చిన వారిలో సింవిరి రామస్వామిగారు సోంపేట, బందరులో వున్న మురారి లక్ష్మీపతిగారు కూడా వున్నారు. ఈ రకంగా నోటీసులు జారీచేస్తూ, ప్రజలలో ఉద్రేకం కలిగించేది యీ పోలీసు డిపార్టుమెంటువారేనని అంటున్నాను. కొంచెం జాగ్రతగా పరిశీలించినట్లైతే ఈ విషయము స్పష్టంగా తెలుస్తుంది. ఉదాహరణకు గౌతు లచ్చన్నగారు యిప్పటికి 15 రోజులనుంచి యితర ప్రాంతాలలో సంచారము చేస్తున్నారు. శాసన సభ్యులకు యిటువంటి నోటీసులు యిచ్చి, వారికి వున్న హక్కులు సాధారణ పరిస్థితులలో కూడా లేకుండా చేస్తున్నారు.

రెండవది కల్లుగీత కార్మికులు మీటింగు పెట్టుకొనుటకు సినిమా ప్రొప్రయిటరు సినిమా హాలు యిచ్చారు. పోలీసువారు అక్కడికి వెళ్ళి, హాలు ఎందుకు యిచ్చారని ఆ ప్రొప్రయిటరును harass చేశారు. ఇటువంటి ఉద్రిక్త పరిస్థితులు ప్రభుత్వం, వారి క్రిందవున్న పోలీసు ఉద్యోగస్థులు కల్పించి, వివిధ రకాల ప్రశ్నలు వేయడం ప్రారంభిస్తున్నారు. ఇటువంటి పరిస్థితులు ప్రభుత్వం ఎందుకు కల్పించాలి? ఈ రోజున సభలు జరపటానికి సాధారణ పరిస్థితులు ప్రభుత్వం కల్పించ వలసియున్నది. గ్రామాలలోని కార్మికు లందరికి కూడా యీ నోటీసులు సర్క్యులేటు చేసి, సభకు రాకూడదు అనే భయం ప్రభుత్వము, పోలీసు డిపార్టుమెంటువారు కల్పిస్తూ, వారు సభలకు రాకుండా ప్రయత్నిస్తున్నారు. కాబట్టి నేను ప్రతిపాదించిన adjournment motion ను ఆమోదించాలని కోరుతున్నాను.

The Hon. Sri N. SANJEEVA REDDI.— అధ్యక్షా, ఇంతలో శ్రీ గోవిందరావుగారు .....

Mr. SPEAKER — I have not called upon the Hon. Deputy Chief Minister to make a statement on this motion.

The Hon. Sri N. SANJEEVA REDDI —Sir, సభ్యులు adjournment motion తెచ్చి మాట్లాడిన నప్పుడు ప్రభుత్వము జవాబు చెప్పకపోతే, వారు చెప్పే allegation లోని తప్పు అంతగూడా ప్రభుత్వముపైన ఉంటుంది జవాబు చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వముపైన వున్నది గాన నన్ను మాట్లాడనివ్వండి. మోపనుల విషయములో వారు పెద్ద పెద్ద ఉపన్యాసాలు చేస్తూ మాట్లాడారు. నిజానికి ప్రభుత్వము సభలు పెట్టవద్దని చెప్పదు. మీటింగు టైములో రగడ కాకుండా చూడడం ప్రభుత్వము యొక్క ఆశయము. కనుక వారు చెప్పిన దానికి బదులు చెప్ప నివ్వకపోతే మంచిది కాదు.

Mr. SPEAKER — సభ్యులు తీర్మానములు ప్రవేశపెట్టి, వాటికి నాయొక్క రూలింగు యివ్వమని అన్నారు. దానిమీద నేను రూలింగు యిచ్చాను. అంతేకాని ఆ మోపనులకు ప్రభుత్వం జవాబు చెప్పవలసిన అవసరము నాకు కనబడ లేదు.

Law regulates the holding of meetings, and it is in pursuance of that, the notice has been issued. So I am disallowing the adjournment motion.

*6. Legislation to protect slum dwellers.*

As the hon. Member is not present, it is presumed he is not moving it.

Sri M. VEERABHADRAM — Sir, I beg to move: that this House stands adjourned to discuss a definite matter of urgent public importance, namely, the failure of the State Government to bring a suitable legislation to protect the rights of the slum dwellers in the municipal areas and suburbs which is resulting in serious unrest and rioting in certain cases.

Mr. SPEAKER — It is not an urgent matter of public importance, So I disallow it.

*7 Misbehaviour of Tahsildar Venkatagiri*

Sri K. ADIKESAVALU NAIDU — Sir, I beg to move

that the business of the House be adjourned to discuss a matter of urgent public importance arising out of the situation created by the misbehaviour of the Tahsildar Venkatagiri, Nellore district by insulting the village officers of that taluk leading to the wholesale strike and failure of the Government to take necessary action.

Mr. SPEAKER — I disallow the motion.

*8 Fire accident in Polavaram village on 25 4 1954*

Mr. SPEAKER —Mr. L Lakshmanadas who gave notice of adjournment motion is not here, and so the motion is disallowed.

*9 Removal of statue of Sri N G Ranga from the premises of Guntur District Board.*

Sri P. PUNDARIKAKSHACHARYULU — Sir, I beg to move

That the business of the House do stand adjourned for the purpose of discussing a definite matter of urgent public importance, namely, the situation created by order and act of the Special Officer (The District Collector) of the Guntur District Board to remove the statue of Sri Professor N. G. Ranga, M. P., President, Bharat Krishkar Lok Party, from the premises of the District Board, Guntur.

The Hon. Sri N. SANJEEVA REDDI:— Sir, ఈ motion మీాద పెద్ద ఉపన్యాసము అక్కర లేదు. పత్రికలలో యీావిషయము ప్రచురించారు. జిల్లాబోర్డువారు ఏకగ్రీవంగా ఆమోదించి తీర్మానం చేశారు. వారిఆక్షేపణ తెలియ జేశారు. సంతోషమే. ప్రభుత్వానికి ఆక్షేపణలేదు. దీన్నిగురించి చర్చ అనవసరం. దీన్నిగురించి రిపోర్టు తెప్పించి పరిశీలించి, ప్రభుత్వము చర్య తీసుకొంటుది. దీన్ని గురించి చర్చ అక్కర లేదని అంటున్నాను.

Mr. SPEAKER — In view of the statement of the Hon. The Deputy Chief Minister, I disallow the motion.

Sri P. PUNDARIKAKSHACHARYULU — అధ్యక్షా, కృషీకర్ లోక్ పార్టీ నాయకుడైన రంగాగారి statue గుంటూరు జిల్లాబోర్డు ఆఫీసుభవనం ఆవరణలో స్థాపించబడ్డది ఆ ఆవరణలోనుంచి దాన్ని ఎందుకు తీసివేశారో తెలియులేదు. అంతటి పరిస్థితులు రావడానికి కారణమేమిటో తెలియడములేదు. ఇట్లాచేయడంవల్ల అక్కడ ప్రజలు చాలా ఆందోళన, అలజడి కలిగియున్నారు. ఈ విషయము చాలా urgent matter of public importance క్రిందకు వస్తుంది గనుక. దీని విషయము యిక్కడ discuss చేయవలసి యున్నది. లేకపోతే, ప్రభుత్వం యీ విషయములో తగుశ్రద్ధ వహించి, ఆ statue యిదివరకు ఎక్కడ ప్రతిష్ఠింపచేయబడ్డదో, అదే చోట్లో దాన్ని పునః ప్రతిష్ఠింపచేయుటానికి చర్య తీసుకుంటారనిన్నీ యీ విషయములో ప్రభుత్వముదే బాధ్యత అని మనవిచేస్తున్నాను.

The Hon Sri N SANJEEVA REDDI — ప్రభుత్వం యీ విషయంలో తప్పకుండా రిపోర్టు తెప్పించి చర్యతీసుకుంటుందని చెబుతున్నప్పుడు, దీన్నిగురించి తర్కించనవసరంలేదు. నేను చెబుతున్నప్పటికిన్నీ, యింకను పదే పదే ఎందుకని మాట్లాడుతున్నారు అంటున్నాను. రిపోర్టు తెప్పించి చర్యతీసుకుంటానని చెబుతున్నానుగదా!

## IV. GOVERNMENT MOTION.

### *Election of a Member to the State Library Commutte.*

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO — Sir, I beg to move That in pursuance of paragraphs (1) and (2) of G. O Ms. No. 180, Education, dated the 27th February, 1954, this Assembly do proceed on a date to be fixed by the Hon. the Speaker to elect one person to the State Library Comittee constituted under sub-section (1) of section 3 of the Madras Public Libraries Act, 1948 (Madras Act XXIV of 1948)

Mr. SPEAKER—With referance to the motion of the Hon. the Minister for Education and Industries regarding the election of one member of the Andhra Legislative Assembly to the State Library Committee, I fix 3 p.m. Saturday, the 15th May 1954 as the time within which nomination papers of candidates for election to the State Library Committee should reach the Secretary. Forms of nomination can be had on application to the Secretary.

2. In making nominations for the election of a member, hon. Members may bear in mind the fact that Sri M. R. Appa Rao, M. L. A., continues to be the member elected to the State Library Committee for a period of three years from 7th July 1952, in the Composite State by the Madras Legislative Assembly.

3. If the number of candidates nominated exceeds the number of vacancies to be filled, namely, one, a poll will be taken on a date to be announced in due course. The election will be by the ordinary method and not on the basis of proportional representation by means of the single transferable vote.'

## V. GOVERNMENT BILLS

### 1. The Sri Venkateswara University Bill, 1954.

*Message from the Governor.*

Mr. SPEAKER.— The following message dated the 25th April 1954, has been received from the Governor of the State of Andhra:

> 'In pursuance of Article 207, Clause (3), of the Constitution of India, I, C. M. Trivedi, Governor of Andhra, hereby recommend to the Andhra Legislative Assembly the consideration of the Sri Venkateswara University Bill, 1954'

Now the Bill will be introduced.

Sri T. NAGI REDDI:— ఈ Bill కు మాత్ర మీ Governor message రావలసిన constitutional అవసరము యేమిటో ప్రత్యేకంగా తెలియ చేసారా?

The Hon. Sri T. VISWANATHAM.— ఇంతకు State funds లో నుండి ఖర్చుపెట్టవలసిన Bills అన్నిటికి కూడా గవర్నరు recommendation యివ్వాలి. మొన్న పత్రికలలో యిది ప్రకటించిన విషయం మీరు పత్రికలలో చూచి వుంటారు.

Sri T. NAGI REDDI — ఈ Area Committees ను remove చేస్తున్నాము దాంట్లో financial implications చాలా వున్నాయి. అయితే, వాటికికూడా యివన్నీ అవసరం లేదా?

The Hon. Sri T. VISWANATHAM — నేను చెప్పినది మీరు ముందు వింటే చాలా బాగుంటుంది. ఇది క్రొత్త item of expenditure తో కూడిన Bill కాబట్టి, Governor's recommendation కావాలి. ఒక new revenue item వస్తూవుంటుంది. అలాగున వచ్చినప్పుడు, దానికి గవర్నరుగారి recommendation కావాలి. పోతే ఏదైనా expenditure involve అయిన Bills అన్నిటికికూడా Governor's message అవసరంవుంది. అప్పుడు Speaker గారు recommendation of the Governor ఏమో చదువుతూ వుంటారు. అదిమీరు గ్రహించాలి.

Sri P. PUNDARIKAKSHACHARYULU:- Finance Minister's statement ప్రకారం యిది Money Bill అవుతుం దేమో.

The Hon. Sri T. VISWANATHAM:— అటువంటి clauses వుంటే, Money Bill అవుతుంది. లేకపోతే Money Bill కాదు. మొన్న యిటువంటి తీర్మానంపై High Court decision కూడా వచ్చింది.

Sri VAVILALA GOPALAKRISHNAIAH:— అధ్యక్షా, యీ Bill వచ్చినప్పుడు Governor's permision కావా లంటున్నారు. Non-officiel Bill ను మంత్రులు ముక్క గవర్నరుగారి

permission కావాలంటున్నారు అయితే, Official Bills కు కూడా గవర్నరుగారియొక్క permission కావాలా?

The Hon. Sri T VISWANATHAM — Government ఏదైనా కొత్తది propose చేసినప్పుడు, expenditure ఉన్నా commitment వున్నా, Governor's recommendation కావాలి. అది నిశ్చితమైన సిద్ధాంతము. దానిని మార్చ వీలులేదు. అందుచేత దాని వాదించి లాభంలేదు.

Sri K. RAJAGOPALA RAO.—Non-official members మొదట్లో Bill ప్రవేశపెట్టినప్పుడు, గవర్నరు అనుమతి తెచ్చుకునే జవాబుదారీ ఆ సభ్యులకే వుంటుందా? అందుకు rules వున్నట్లైతే, సెక్రటరీగారు యేమైనా వాటిని తెప్పించి యిస్తారా అని అడుగుతున్నాను.

The Hon. Sri T. VISWANATHAM :—ఇప్పుడు వున్న rules ప్రకారము non-official సభ్యులే గవర్నరుగారికి వ్రాసుకోవాలని వుంది

Sri B. KRISHNAMURTHY RAO —(Rose up)

Mr. SPEAKER --దీనిపై యిప్పుడు clarification ఎందుకు. Rules ప్రకారమే జరుగుతుంది. వీరు (శ్రీ బి. కృష్ణమూర్తిరావు గారు) నా chamber లో మాట్లాడారు కదా.

Sri B. KRISHNAMURTHY RAO:— అట్లాయితే, మరల మాట్లాడుతాను.

Mr. SPEAKER .—అది తరువాత చూద్దాము.

The Hon. Sri S.B.P. PATTABHI RAMA RAO :—Mr. Speaker, Sir, I have great pleasure in presenting for your consideration the draft Bill for the establishment of Sri Venkateswara University at Tirupathi with the assistance of the Tirupathi Tirumalai Devasthanams.....

Sri K. RAJAGOPALA RAO :— తెలుగులో చెప్పండి.

The Hon. Sri S. B. P. PATTABHI RAMA RAO :— చెప్పుతానండి. Breif గా చెప్పుతాను.

At the outset, I would like to state that the idea of forming a University at Tirupati and utilising the funds of the Devastanams for such

educational purposes is neither new nor novel. As early as 1914, the late Mr. Justice T. V. Seshagiri Ayyar had a Bill enacted in the Madras Legislature for utlising the surplus funds of the Tirumalai Tirupati Devasthanams for the maintenance of a Sanskrit School at Tirupati and also two English High Schools, one at Tirupati and another at Vellore. Subsequently in 1925, when the question of establishment of the Andhra University was under examination, the late Mr. Justice Sir T. Sadasiva Ayyar, who was then the President of the Hindu Religious Endowments Board submitted comprehensive proposals to Government for the formation of a University at Tirupati having jurisdiction over the Rayalaseema districts of Chittoor, Cuddapah, Anantapur, Kurnool and Bellary. He envisaged that this University should be a Hindu or Oriental University mainly associated with four branches of study, namely, 1. Sanskrit Literature, 2. Indian Philosophy, 3. Hindu religion and 4. Ayurveda. The Hindu religion is to comprise of instruction in vedic religion, religion according to Dharma Sastras, both Saivite and Vaishnavite Agamas, instruction in the rites and ceremonies observed by the various sub-divisions of the Hindu community, instruction in temple rituals and services and lastly instruction in some courses like Iconography and Fine Arts associated with religion such as sacred painting, sacred sculpture, sacred architecture, sacred music etc. He also sent up a detailed Bill for the purpose of incorporating therein necessary amendments to the Hindu Religious Endowments Act. But unfortunately, the scheme could not be proceeded with, as the Mahant, who was then the Vicharanakartha or otherwise known as the administrative Trustee of the Davasthanams, and who had to take the initiative, declined to sponsor the scheme on the plea that he himself had filed a suit questioning the validity

అందువల్ల ఇది విచ్ఛిన్నం కాకుండా చూడాలని కోరుతున్నాను. ఎన్నాళ్ళనుండో పోరి సాధించి అనంతపురంలో నెలకొల్పుకున్న ఇంజనీరింగు కళాశాలను తిరుపతికి మార్చవలసిందిగా శ్రీ గంగాధరరావు కమిటీ సిఫార్సు చేసింది. అందుపై ఆందోళన జరిగింది. రాయలసీమలో ఏదో ఒక కేంద్రంగా అభివృద్ధి కావాలని ఆశించిన చోటనుండి తీసివేయడం అన్యాయం. అందుపై ఆందోళన జరిగింది. చివరకు అది అక్కడే వుంటుందని శ్రీ సంజీవరెడ్డిగారు చెప్పారు. చాలా సంతోషము. తిరుపతిలో ఏర్పాటుచేసే కళాశాలలో వారు చెప్పినట్లు అద్వయిత వేదాంత శాస్త్రము పెట్టుకునే ఏర్పాటుచేయాలనుకుంటే అందుకు మాకేమీ అభ్యంతరంలేదు. దానికి కావలసిన డబ్బును తిరుపతి దేవస్థానమునుండి తీసుకొని, ఖర్చుపెట్టుకో వచ్చును. అక్కడి డబ్బు, అక్కడవాటికి ఖర్చు పెట్టుకోడానికి ఏమీ చిక్కులేదు. ఈ అన్ని కారణాలతో తిరుపతి యూనివర్శిటీని రెసిడెన్షియల్ యూనివర్శిటీగానే డెవలప్ చేస్తూ యీ విషయంలో ప్రజాభిప్రాయాన్ని తీసుకోవాలని కోరుతూ నేను ఇంతటితో విరమిస్తున్నాను.

Sri K. RAJAGOPALA RAO :— ఆంధ్రదేశము చాలా కాలముగా మరియొక విశ్వవిద్యాలయము కావాలని వాంఛిస్తున్నది. మన దేశం చాలా విశాలమైనదగుటవల్ల జనాభా చాలా ఎక్కువగా వుండుటవల్ల రెండు విశ్వవిద్యాలయాలు అవసరమేనని అందరు అంగీకరించినది,—అందరూ కోరుతున్నదీ గూడ. అందుకని మా పార్టీవారు గూడ చాలా కాలముగా మరియొక విశ్వవిద్యాలయము ఆంధ్రదేశములో ఏర్పాటుచేసుకో వలసిన అవసరం వుందనీ అప్పుడే మన ప్రజల అవసరాలు తీర్చగలిగినవారము అవుతామని భావిస్తున్నారు. మరియొక విశ్వవిద్యాలయమును ఏర్పాటు చేయాలనే అభిప్రాయముతోటి మేము ఏకీభవిస్తున్నాము, ఐతే ఈ విశ్వవిద్యాలయము ప్రజల అవసరాలను తీర్చడి మాత్రమే గాకుండా ప్రజలయొక్క విజ్ఞానాన్ని సంస్కృతిని

అభివృద్ధి పరిచేదిగా వుండాలి. ఈ నాడు మన మంత్రిగారు ప్రవేశపెట్టిన యీ బిల్లు మాత్రం మన ఆంధ్ర దేశము ఆశించినటువంటి ఆశలను వమ్ము చేస్తున్నది. ఆంధ్ర దేశమును రెండుముక్కలుగా చీల్చి మన సంస్కృతిని విచ్ఛిన్నం చేసి మన జాతి ఏకము కాకుండా చేసే అవరోధం తప్ప ఈ బిల్లువల్ల మన ఆంధ్ర దేశమునకు కలిగే ప్రయోజనము నూన్యం,

అందువల్ల ఈ affiliating University ఉండాలనే ప్రతిపాదనను కమ్యూనిష్టుపార్టి ప్రతిఘటిస్తున్నది. ఈ సందర్భంలో ఏ విధముగా మన ఆంధ్రజాతియొక్క సంస్కృతి ఏ విధంగా అభివృద్ధి అవుతుందని ఆలోచించవలసిన అవసరమున్నది. ఇప్పుడు ఈ బిల్లును ప్రతిపాదించడానికి గల కారణాలు వివరిస్తూ, objects and reasons లో ఏవేవో కారణాలు చూపించారు. అవి ఏమాత్రం తృప్తికరంగా లేవు. ఇప్పుడు వీరు తిరుపతిలో కలుగజేయదలచిన విద్యాసౌకర్యములతో Residential University ని నెలకొల్పడానికి వీలున్నప్పటికిని, అదివద్దని Affiliating University ని నెలకొల్ప దలస్తున్నారంటే మనదేశాన్ని చీల్చివేయదలచుకున్నారా అని అడుగుతున్నాను ఇప్పుడు వారు ఈ బిల్లులో, aims and objects లో ఏమి చెప్పినారంటే colleges లో Post Graduate courses, Research work Honours courses, ఇవన్నీ మన దేశములో బాగుపడుతున్నాయి. కాని రాయలసీమ చాలకాలముగా ఈ విషయములో వెనుకబడి యున్నది. కనుక అచ్చట ప్రత్యేకంగా ఇటువంటి courses అన్నీ నెలకొల్పేందుకు గాను Affiliating University ని తిరుపతిలో నెలకొల్పు చున్నామని అన్నారు. అయితే ఈ తిరుపతి యూనివర్సిటీని Residential University గా చేస్తేనట్టుకు ఈ post Graduate courses గాని Honours courses గాని, Research courses గాని, యితర Science courses గాని, ఇవన్నీ పెట్టేందుకు ఏమైనా అభ్యంతర మున్నదా, అని ప్రభుత్వమును ప్రశ్నిస్తున్నాను. Residential University లోనే ఈ courses అన్నీ పెట్టేందుకు ఎవరి ఆక్షేపణ లేదుకదా! ఇటువంటి సౌకర్యాలు, వివిధ కళాశాలలో అభివృద్ధి శాఖలు నెలకొల్పాలనేదే మా ఉద్దేశ్యము, మా లక్ష్యము కూడానని మనవిచేస్తున్నాను. దీనికిగాను Affiliating University యే ఉండవలసిన అవసరమేమని ప్రశ్నిస్తున్నాను. ప్రభుత్వము వేరొక ఉద్దేశ్యము పెట్టుకొని పై కారణాలను ఒక సాకుగా చెప్పచున్నారేగాని [illegible]కాదని చెప్పవలసియున్నది. ఈ తిరుపతి యూనివర్సిటీని ఒక

Affiliating University గా చేయుటకు ప్రభుత్వము ఒక ప్రధాన కారణము చెప్పింది. దీనిని Residential University గా నెలకొల్పి, ఈ post - Graduate courses ఇవన్నీ పెట్టవలసియుంటే Andhra University Act లో చాలా మార్పులు చేయవలసి యుంటుంది. ఇదంతా చాలాకష్టముగా యుంటుంది. కనుక ఈ విధంగా ఒక ప్రత్యేక బిల్లును తీసుకువచ్చామని అన్నారు. ఒక Act లో మార్పులు చేయడం కష్టమంటే, ఇది నమ్మదగిందేనా అని అడుగుతున్నాను. ఒక ప్రత్యేక ఉద్దేశ్యంతో ఈ బిల్లును తయారుచేసి ఇక్కడ వృధాగా చర్చచేయడానికి పూనుకొంటున్నారనే విషయాన్ని చాలా జాగ్రత్తగా గమనించవలసి యున్నదని మనవిచేస్తున్నాను.

దీనికి వీరు మరొక కారణాన్నికూడ చెప్పుతున్నారు. ఆంధ్ర దేశములో ఇప్పటికే చాలా colleges, చాలా students ఉన్నారు. ఇదికూడా దాంట్లో చేర్చినట్లైతే ఆంధ్ర విశ్వవిద్యాలయానికి చాలా భారమవుతుందని అన్నారు. ఇప్పుడు అక్కడ 5 జిల్లాలలోను 8 కాలేజీలున్నాయి. వాటిని దీనిలో చేరిస్తే ఆంధ్ర విశ్వవిద్యాలయానికి మోయలేనంత భారమవుతుందంటే ఇది ఎంతమాత్రం నమ్మదగినది కాదు. వారు తీసుకువచ్చిన బిల్లును బలపరచడానికి దీని నొక సాకుగా చెప్పుతున్నారేగాని మరేమికాదు. మద్రాసు విశ్వవిద్యాలయము యొక్క సంఖ్యను మనఆంధ్రవిశ్వవిద్యాలయము యొక్క సంఖ్యను పోల్చిచూడండి. ఒక efficiency లో గాని administration లో గాని అన్నివిషయాలలోను పోల్చిచూడండి. మద్రాసు విశ్వవిద్యాలయంలో 28 888 మంది విద్యార్థులున్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో 9,445 మంది ఉన్నారు. కాని percentage of passes లో గాని degrees లో గాని, ఇతర courses లో గాని మదరాసు విశ్వవిద్యాలయమునొక్క standard ఏమైనా తగ్గియున్నదా? 1946-47 లెక్కలు బట్టి సంఖ్యలు ఇవ్వబడినవి. ఇప్పటికి ఇంకా proportionate గా సంఖ్య పెరిగి ఉంటుంది. అయినా ఆ లెక్కల ప్రకారమే తీసుకొన్నప్పటికిని మద్రాసు విశ్వవిద్యాలయం దేటిలోనైనా కొరతగాఉన్నదా. దాని efficiency లో గాని administration లో గాని ఏమైనా తక్కువగా ఉన్నదా, వారు అన్ని కళాశాలలను నడపలేక పోతున్నారా? ఈ రోజున భారతదేశములోని విశ్వ విద్యాలయాలలో ఒక ప్రధాన విశ్వవిద్యాలయముగా, ఉంటున్నది మద్రాసు విశ్వవిద్యాలయము. ఈ నాడు ఆంధ్ర విశ్వవిద్యాలయములో 9 వేలమంది విద్యార్థులు ఉన్నారు, రాయలసీమలోని 4 జిల్లాలలోను

మరో 4 వేలమంది కలిసి 13 వేలమంది అవుతారు. ఈ 13 వేల మందిని manage చేయడంగాని examine చేయడం గాని ఏమైనా కష్ట మవుతుందా. మద్రాసు విశ్వ విద్యాలయములోని 28 వేలమందిలో సగముకూడా లేరే. అటువంటప్పుడు ఇది కష్టసాధ్యమంటే ఇది ఒక వంకమాత్రమే తప్ప సరియైన కారణము కాదని అనుకోవలసియుంటుంది. ఇది నమ్మ దగినది ఏ మాత్రము కాదని మనవి చేస్తున్నాను.

ఇక పోతే, దీనికి మరికొన్ని కారణములు కూడా చెప్పారు. దీన్ని Affiliated University గా ఏర్పాటు చేయటానికి గల కారణాలు Statement of objects and reasons వివరిస్తూ

The University will have as one of its ultimate objectives, the promotion of Indian Arts and Architecture, the development of Specialities, like Indology, Sanskrit learning and research, Music, Philosophy and Sciences.

ఇవి నిజంగా విద్యను అభివృద్ధి పరచటానికి ఆశిస్తున్నామా అంటే, యీ మాత్రం దానికి భంగము కలిగిస్తుందని మనవి చేస్తున్నాను. అందు వల్ల దీన్ని అంగీకరించటానికి వీలులేదని అంటున్నాను. ఈ విధంగాచేస్తే మన ఆంధ్రజాతి ఐక్యతకు భంగము కలుగుతుందని నమ్మండి. రాయలసీమ వారికి, కోస్తాజిల్లావారికి పోటీపెట్టినట్లు అవుతుంది. ఇప్పటికే కాపిటల్ విషయములో విభేధాలు కలుగ ఆరంభించినవి. అవి మనము ఏదో విధంగా సరిచేసుకోవాలి. ఇవ్వాళ ఏదో ప్రభుత్వము పక్షమున నున్న వారు అధికారం ఆకాంక్షిస్తూ మనజాతి ఐక్యతకు భంగము కలుగచేయ టానికి ప్రయత్నిస్తున్నా రన్నమాట. అట్లాచేస్తే, అది వారి పదవులకు భంగము కలుగజేయదా ? అటువంటి దానికి పూనుకోవద్దని నా మనవి. ఈ రోజు యీ బిల్లును బట్టి మన ఆంధ్రజాతీ యైక్యతను చెడగొట్టవలెననే దృష్టితో తేబడిందని స్పష్టమగుచున్నది. ఇది చాలా విచారకరం. శ్రీ ప్రకాశంపంతులుగారు చాలా వృద్ధులు. ఆంధ్ర దేశానికంతటికీగూడా నాయకత్వం వహించి, ప్రజాసేవ చేస్తున్నారు. వారికి చాలావృద్ధాప్యము వచ్చింది. ఆంధ్రులందరిని ఏకంచేయటానికి పూనుకొనటానికి బదులు శ్రీ ప్రకాశం పంతులుగారు కూడా వారి తుదిరోజులలో జాతీయ అనైక్యతను కలుగచేసే యీ విధమైన బిల్లును అంగీకరించారంటే నాకు ఆశ్చర్యము కలుగజేస్తున్నది, ఈ బిల్లును మార్చాలని హృదయ పూర్వ కముగా, వినయముగా, వారికి నేను మనవి చేస్తున్నాను.

Sri B. KRISHNAMURTHI RAO.— తుది రోజులు అని చెప్పడం తెలుగు భాషలో తప్పు అని భావించ బడుతుంది. అంతకన్నా వేరే మంచిమాటలు ఉపయోగించితే బాగుంటుంది అని అంటున్నాను.

Sri K. RAJAGOPALA RAO.— కృష్ణమూర్తి రావుగారు నేను అన్నమాటకు వ్యాఖ్యానం చేయనవసరం లేదు. నేను తప్పు అర్థములో మాట్లాడలేదు. అంతకన్న వేరే అర్థము చేసుకోనవసరం లేదు. ప్రకాశం పంతులుగారు పెద్దవారు వృద్ధాప్యము వచ్చింది. ఉత్తరోత్తరా తొందరలోనే యింకా ఎన్నో పనులు చేయవలసినవి ముందు యున్నవి. ఈ బిల్లు అందరికి ప్రమాదం కలిగించబోతున్నది. అంతే కాకుండా యీ యూనివర్సిటీ స్థాపనకు ఏర్పాటుచేయబడ్డ కమిటీ వారు వారి రిపోర్టులో కూడా స్పష్టముగా తెలియజేశారు. అక్కడ Honours Courses పెట్టి gradual గా develope చేసినట్లైతే, Comprehensive full pledged university గా కొన్ని ఏళ్ళలో తయారు చేసుకోగలుగుతామేమో కాని, యిప్పుడు ఒకేసారి దీన్ని అకస్మాత్తుగా పెట్టినట్లైతే, ఆ విశ్వవిద్యాలయానికి తగిన స్థాయి రాదని స్పష్టముగా చెప్పారు. కనీసము 1955 సంవత్సరములోనైనా ఆరంభం చేయగలిగితే మంచిదే. ఒకవేళ యీ బిల్లు ప్యాసుచేస్తే మనం మే 20-వ తేదీకి యిది యాక్టుగా వస్తుంది అనుకోండి. ఇక జూన్ 20-వ తేదీకి University పెట్టాలి. అంటే ఒక నెల రోజులలో. University పెట్టగలమా? సంవత్సరాలకొద్దీ తీసుకొంటేనే University ని స్థాపించటానికి దిక్కులేకుండా వుంటే, యిప్పుడు యీ ప్రభుత్వము ఒక నెల రోజులలో University పెట్టి ప్రారంభిస్తామని అంటే ఇది సాధ్యమయ్యే పనియేనా? ఒక University స్థాపించాలంటే, దానికి ఎంత హంగు కావాలి! కావలసినవి ఎన్ని వ్యవహారా లున్నవి? ఇప్పుడు యీ ప్రభుత్వం తిరుపతి యూనివర్సిటీ స్థాపన విషయములో చేసేది అంతయు యింత త్వరలో సాధ్యమయ్యేదేనా అని అడుగుతున్నాను. దీనికి యింత తొందరబాటు ఎందుకు? యీ యూనివర్సిటీని పెట్టి gradual గా ఎందుకు వృద్ధికి తెచ్చుకో కూడదు? రాయలసీమలో విద్యాభిలాషగలవారందరికి కూడా యిది interest కలిగించే ఉద్యమం. ఆంధ్ర యూనివర్సిటీ 1927-వ సంవత్సరములో స్థాపించబడింది. అది full pledged university కావటానికి యెన్ని ఏండ్లు పట్టిందో చూడండి. ఇప్పటికి 27 ఏండ్లు అయింది. ఇతర University లతో పాటు సమాన ప్రతిపత్తిలోకి తేవ్వలేకపోయారంటే, ఎంతెంత పోరాటను

సాగించాలో గుర్తించాలి. తమిళులతో ఎన్నో సంవత్సరాలు పోరాటం సాగించి తేగాని, మనకు యూనివర్సిటీ రాలేదు. దానికి recognition వచ్చేదానికి యిన్ని ఏండ్లు పట్టింది. University కొత్తగా స్థాపించాలంటే, దానికి తగినంతమంది విద్యార్థు లుండాలి. Courses కు తగిన apparatus సమకూర్చుకోవాలి. కాబట్టి చేరే విద్యార్థులకు నష్టము కలుగకుండా చూడాలిగదా. తరువాత వాళ్ళను నిరుత్సాహపరచి ప్రయోజన ముండదు. ఇంత త్వరలో యూనివర్సిటీ కోసము ప్రభుత్వం rush up చేస్తున్నదంటే ఇది నిజంగా విద్యార్థుల క్షేమం కొరకేనా అని అడుగుతున్నాను. వారు చెప్పినవి మిగతా కారణాలు కూడా అలాగే వున్నవి విశాఖపట్టణం ఒక మూల, ఒక యూనివర్సిటీ వున్నది. కాబట్టి, రెండవ యూనివర్సిటీ మరొక మూల పెట్టాలని అంటున్నారు. దీనిలో విజ్ఞత యేమీ కనబడడం లేదు. కర్నూలులో రాజధాని పెట్టారు. ఇది రాష్ట్రానికి ఒక మూల అయింది. కాబట్టి యింకొక రాజధాని మరొక మూల పెట్టుతారా? దానికి కూడా విలువ నివ్వ నవసరం లేదు. అందువల్ల యిది ఏ విధంగా చూచినా యీ యూనివర్సిటీ Affiliated University గా పెట్టాలనే ఆలోచన సరియైనదిగా కనబడడం లేదు. అక్కడ రాయలసీమలో విద్యార్థులకు విద్య నభివృద్ధి పరచటానికి ఒకటి సరియైనదిగాను full pledged university పెట్టితే మంచిదేకాని, ఇప్పుడు నూతనంగా ఏర్పాటు చేస్తామనేది Residential University తిరుపతిలో పెట్టి, దాన్ని ఆంధ్ర University కి అనుబంధముగా చేస్తే ఆంధ్ర విశ్వవిద్యాలయములోని సౌకర్యాలు పొందటానికి వీలుగా వుంటుంది. వెనుకబడిన courses అక్కడ ప్రారంభించి, విద్యార్థులను ప్రవీణులనుగా చెయ్యండి. అట్లా చేస్తే ఆంధ్రుల ఐక్యతకు భంగం రాదు. రాయలసీమలో విద్యార్థులను అభివృద్ధికి తీసుకుని రావాలని కోరేవారము మేము. కోస్తా జిల్లాలతోబాటు రాయలసీమ విద్యార్థులుగూడా విద్యా ప్రవీణులు కావలసిందనే మా కోరిక. మాకు ఆంధ్రులయందు, కోస్తావారని, రాయలసీమవారని విభేదాలు లేకుండా సమాన దృక్పథము కలవారము మేము. వారి క్షేమముకోరే యీ తిరుపతిలో పెట్ట నుద్దేశింపబడే యూనివర్సిటీ రెసిడెన్షియల్ యూనివర్సిటీని చేయమని మేము మొదటినుంచి కోరుతున్నాము. ఈ కొత్త యూనివర్సిటీ తిరుపతిలోనే వుండాలి కాని, మరొకచోట పనికిరాదు, అని అంటున్నారు. ఇదంతా పెద్దలందరు సరియైన మన స్తత్వంతో చెబుతున్నారా? రెండు Universities చేసేబదులు, రాయలసీమలో

యింకను కళాశాలలు పెంచండి. Colleges కట్టండి. ఇంకను Medical Colleges గాని, Engineering Colleges గాని కట్టించండి విద్యార్థులను encourage చేసి ఉత్తీర్ణులయ్యేటట్లు చేయండి, దానికి ఎవరు ఆక్షేపణ చెప్పరు అంతేగాని యీ తిరుపతి విశ్వవిద్యాలయాన్ని Affiliated University గా చేస్తే యెవరు సంతోషించరు. పేపర్లలో మామిడిపూడి వెంకటరంగయ్యగారు మొదలయిన వారు యిచ్చిన సలహాలను ప్రభుత్వం గమనించ నిరాకరిస్తున్నది. పత్రికలలో యీ విశ్వవిద్యాలయములో సలహాలిచ్చినవారు మంచి అనుభవజ్ఞులు. అందువల్ల దీన్ని affiliated university గా చేయవద్దని నా సలహా. తొందరపడి అప్రదిష్టపాలు కావద్దని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నిజంగా రాయలసీమలోని కళాశాలల అభివృద్ధికొరకు యీ ప్రభుత్వం పాటుపడుతున్నారని అనిపించుకోదలిస్తే, దీన్ని residential university ని చేయండి. ఇప్పుడు మద్రాసు యూనివర్సిటీకి చెందిన రాయలసీమ కళాశాలలు అన్నిటిని disaffiliate చేసి ఆంధ్ర యూనివర్సిటీకి affiliate చేయండి. ఆంధ్ర విద్యార్థులందరికి లాభము కలుగుతుంది. కమ్యూనిస్టు పార్టీ తరఫున నేను యీ బిల్లును సెలెక్టు కమిటీకి refer చేయవలసిందని విజ్ఞప్తి చేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

Sri K. VARADACHARI :— అధ్యక్షా! ప్రతిపక్షంలోని శాసనసభ్యులు, రాయలసీమవారియందు విశేషమైన అనురాగము ప్రేమను చూపిస్తూ, రాయలసీమవారికి సున్నచుడతామనే వైఖరితో మాట్లాడారు. కాని, యింకొక వేరైన అభిప్రాయము యేదీ కనబడలేదు. ఎప్పుడు వచ్చినాసరే, యే విషయం వచ్చినా సరే, సర్కారువారికి అంత తీవ్రమైన ప్రీతి, అభిమానము రాయలసీమ వారియందు విశేషముగా చూపిస్తారు ఆ విధంగా చూపించి కడపటికి యేమీ లేదంటారు. ఇది, పంచపాండవులంటే మంచం కోళ్ళవలె మూడు చూపించి, రెండువేసి, ఒకటి తుడిచివేశారట" అన్నట్లుగా వుంది. అలాగున, యీ ప్రతిపక్షం వాదన కనబడుతోంది. ఇది కేవలం Residential University గా వుంచినందువల్ల, ఆంధ్ర విశ్వవిద్యాలయం యొక్క ప్రఖ్యాతిని, స్థాయిని యెంత మాత్రం తగ్గించ కూడదు అని యిక్కడ కొంతమంది గౌరవ సభ్యులు ద్వైత, అద్వైత సిద్ధాంతాలతో కూడిన philosophies ను అలవరచుకోవాలని రాయలసీమ వారికి ప్రబోధిస్తున్నారు. రేపటి (Interruption - మీరూ ఒప్పుకొంటున్నారు) ఆనాడు విజయవాడలో పెట్టవలసిన ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని వాల్తేరులో మీరు పెట్టారు.

ఆ విధంగా రాయలసీమవారికి అన్యాయం జరిగింది. మా మిత్రులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారుకూడ వారి వుపన్యాసంలో చెప్పారు. వారి వాదనలో యీ వాల్తేరు యెంతో దూరంలో వుందన్నారు. రాయలసీమవారికి యేదో కష్టమైన పరిస్థితులలో యిక్కడ కుదిరింది. "ఈ వాల్తేరు విశ్వవిద్యాలయమును మీరేమీ తాకవద్దు. వేరే మీరు అభివృద్ధి చేసుకోండి. సర్కారు Colleges ను affiliate చేయవద్దు. Residential University గా పెట్టుకొని బ్రతకండి" అని అన్నారు. దానికి కారణంగా మీరు రాయలసీమవారని కోస్తాజిల్లాలవారని విభజన చేస్తూ, వారిని మీరు వేరుచేయాలని పట్టుదలతో పనిచేస్తున్నారని చెప్పారు. ఈ వాదనలు కేవలము తిరుపతి శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీని రెసిడెన్షియల్ యూనివర్సిటీగా చేయమని కాదా! మిగతా రాయలసీమ కాలేజీలను ఆంధ్ర యూనివర్సిటీతో affiliate చేసి తిరుపతిలో రెసిడెన్షియల్ యూనివర్సిటీని స్థాపించాలనేదే మీ వాదన. (Interruption నాకు అర్థంకాలేదు.) రెండవది వాల్తేరు దూరము అయినందువల్ల, రాయలసీమలోని కాలేజీలన్ని affiliate చేస్తూ, తిరుపతి వెంకటేశ్వర యూనివర్సిటీనే Affiliting యూనివర్సిటీగా చేయాలని మేము అంటున్నాము. ఇప్పుడు figures ను బట్టి చూస్తే విద్యార్థుల సంఖ్య జాస్తీ అవుతోంది. మా చిత్తూరుజిల్లా వాల్తేరుకు 500 మైళ్ళు దూరంలో వుంది. కర్నూలు నుండి యీ సమావేశం యిక్కడ పెట్టుకొన్నాము. ఇంతదూరంలో మేము యిక్కడ జరుగుతూండే కార్యక్రమములో అంతా కూడా వుపయోగ పడేట్లు చేసుకోవాలని. ఆ విధంగా చేసుకోవాలంటే మాకు యెంతకష్టమో మీరే ఆలోచించాలి సభ్యులందరికి కూడా ఈ ఆంధ్ర విశ్వవిద్యాలయము మీద అనురాగము న్యాయంగా వుండవలసిందే. న్యాయంగా యెంతవరకు అభివృద్ధి పరచవచ్చో అంతవరకూ అభివృద్ధి చేసుకోవచ్చు. మమ్మల్ని యెందుకు బాధపెడతారు? వన సోదరులను అనవసరంగా యెందుకు కష్టపెడతారు? మీకు సాధ్యపడితే రాయలసీమకు సున్నబుడదామనే వుద్దేశ్యం తప్ప, మీ వలకుబడిని వుపయోగించుకోవాలనే వుద్దేశ్యం తప్ప వేరేమీ కనపడటం లేదు. మాకు విభజన చేయాలనే వుద్దేశ్యము యెప్పుడూ లేదు. అట్లా వుంటే, నల్లూరు కాలేజీని యెందుకు చేర్చుకోవాలి?

కోస్తాజిల్లాలలో వుండే నెల్లూరుజిల్లాను మావైపు చేర్చుకోవడము విభజన కాదని అని నా అభిప్రాయము. ఆంధ్రుల ఐక్యతకు భంగం కలుగకుండా యీ నెల్లూరుజిల్లాలోని కాలేజీలను చేర్చాము. యిదికూడా చాలదని నా అభిప్రాయము గుంటూరు జిల్లానుకూడా యీ తిరుపతి విశ్వ విద్యాలయములో చేర్చకూడదా ? లక్షణంగా రెండూ వస్తే మాకూ సంతోషమే. గుంటూరు జిల్లానుకూడా చేరిస్తే తిరుపతి విశ్వ విద్యాలయము self-sufficient గా పనిచేస్తుంది. యీ విభజన తత్వము మీకే వుంది. నిజంగా యిది బాగుపడాలని మీకు వుంటే గుంటూరు జిల్లాను తిరుపతి విశ్వ విద్యాలయములో చేర్చండి. ఇది యెంత వైభవంగా వుంటుందో ఆలోచించండి రాయలసీమవారు వేరే ఆంధ్రులని చెప్పి ద్వేషభావము మీరు పెంచ నవసరములేదు గుంటూరును వెంకటేశ్వర విశ్వవిద్యాలయములో చేర్చండి, మాకు ఆక్షేపణలేదు. అంతేకాకుండా, 500 మైళ్ళ దూరమునుండి వార్తెకువచ్చి, ఒకపెద్ద వాదన లేవతీయటం అనేది అంత సమంజసంగాలేదు. మీరు మేము ఒకే విధంగా ఐక్యతతో వుండాలనే అభిప్రాయం వుంటే, యింకా కోస్తాజిల్లాలను చేర్చండి. ఇప్పటికే Andhra University కి వుండేభారం తగ్గుతుంది. అప్పుడు అది యిది సమానంగా వుంటుంది. కాబట్టి ఆ విషయంలో మీరంతా కూడా ఒకే అభిప్రాయమునకువచ్చి మీరంతాకూడా యీ ప్రాంతీయ ద్వేషాన్ని అణచుకోవాలంటే, మా విశ్వవిద్యాలయంలో యీ రెండు జిల్లాలను చేర్చండి. అప్పుడు రెండు విశ్వవిద్యాలయాలు సరిసమానంగా వుంటాయి. రాయలసీమ, కోస్తాజిల్లాలు రాజకీయంగాను, విద్యారంగంలోనూ అందరూ చక్కగా పనిచేయడానికి యోగ్యంగా వుంటుంది. కాని, యిప్పుడు యీ వాదన రెచ్చగొట్టి, రాయలసీమ వాసులలో భయసందేహాలను కల్పించిన వారవుతారు. అందుచేత ముఖ్యంగా మీ అందరికీకూడా చేయియెత్తి నమస్కరించి చెప్పేది యేమిటంటే మీకు మాయందు నిజంగా మంచి అభిప్రాయంవుంటే యింకొక జిల్లానుకూడా చేర్చి, మీరుమేము ఒకటే అనేభావముతో కలిగి, యీ బిల్లును ఆమోదించమని కోరుతున్నాను.

Sri D. SEETHARAMAIAH :— అధ్యక్షా ! ఈ వెంకటేశ్వరా యూనివర్శిటీ బిల్లును మంత్రివర్గం ఈ దినం తెచ్చింది. ఇదివరకు మిత్రులు రాజగోపాలరావుగారు చెప్పినట్లు రాయలసీమకు ఒక యూనివర్శిటీ కావాలని రాయలసీమలో ఉన్న జనం అంతా కోరింది, అంతే

కాకుండా చాలా సంవత్సరాలనుంచి కమ్యూనిస్టుపార్టీ ఇందుకై తీవ్ర ఆందోళనచేస్తూ వచ్చింది. కాని యెటువంటి విశ్వవిద్యాలయం కావాలని ఆందోళనచేశాం? ఆంధ్రజాతి అంతా ఒకటిగా ఉండవలసిన అవసరం ఉంది. కానీ ఈ ఎఫిలియేటింగ్ యూనివర్శిటీ పెట్టడంవల్ల ఆంధ్రజాతి ఐకమత్యం పోతున్నది. అందుచేత కమ్యూనిష్టుపార్టీ రెసిడెన్షియల్ యూనివర్సిటీగా వుండాలని చెప్పతున్నది. అఫిలియేటింగ్ యూనివర్శిటి కావాలని మంత్రివర్గం చెప్పుచున్నది. దానికి అయ్యే ఖర్చులను రాయలసీమ జిల్లాల్లో జిల్లాకొకటి చొప్పున టెక్నాలజీ కాలేజెస్ ఎందుకు పెట్టకూడదో చెప్పమంటున్నాను. రాయలసీమలో ఆరు కాలేజీలుమాత్రమే ఉన్నాయి. అందులో అనంతపురంలో ఒక ఇంజనీరింగ్ కళాశాల ఉంది. ఇంకా ఈ జిల్లాలో కాలేజీలు కావాలి. వాటిని ఎందుకు పెట్టకూడదో? అంటే ఇప్పుడు అఫిలియేటింగ్ యూనివర్శిటీకి పెట్టే ఖర్చు అంతాకూడా ఈ రాయలసీమజిల్లాల్లో టెక్నాలజీ కాలేజెస్ పెడితే ఆ ప్రాంత సత్వరాభివృద్ధికి ఉపయోగకరంగా ఉంటుందని నా సలహా. అనుబంధ విశ్వకళాపరిషత్తును పగదీర్చుకొను వుద్దేశ్యంతో పెట్టుచున్నారు. తద్వారా ఆంధ్రజాతిని రెండుగా శాశ్వతంగా చీల్చుచున్నారు. ప్రస్తుతం ఆంధ్రజాతికి ఐక్యత ఎంతో అవసరం. పూర్వకాలంనుంచీ మన ఆంధ్రజాతి అంతా ముక్కలు చెక్కలుగా ఉంది. మన ఆంధ్రజాతి మైసూరులో కొంతభాగం, ఒరిస్సాలో కొంతభాగం, మధ్యప్రదేశ్‌లో కొంతభాగం అలా ముక్కలు చెక్కలై ఉంది. దీన్ని ఐక్యపరచడానికి బదులు, వున్నదానినే చీల్చడం, ఆంధ్రమంత్రివర్గమునకు తగనిపని. ఇది చాలా విచారించ తగ్గ విషయం. ఆంధ్రదేశాన్నంతటినీ సమన్వయపరిచే విద్యావిధానం మనకు వుండాలి. అందుకు రెండు అఫిలియేటింగు యూనివర్సిటీలు యేమాత్రం తోడ్పడవు. అందులో ఒకటి రెసిడెన్షియల్ యూనివర్సిటీగా వుంటే, చక్కని సమన్వయం కుదురుతుంది. ఇది జాతీయ ఐక్యతకు, విద్యాభివృద్ధికి తోడ్పడుతుంది.

శ్రీవెంకటేశ్వరా యూనివర్సిటీ రెసిడెన్షియల్ గావుంటె అదిమన్నదు, అభివృద్ధి చెందదని కొందరు వాదిస్తున్నారు. మద్రాసులో అన్నామలై యూనివర్శిటీ ఉందికదా అది అభివృద్ధి కావడంలేదా, అలాగే వెంకటేశ్వరా యూనివర్శిటీని కూడా రెసిడెన్షియల్ యూనివర్శిటీగా చేస్తే ఎందుకు బాగుండదని నేను అనుకుంటున్నాను. రెసిడెన్షియల్, అఫిలియేటింగు యూనివర్శిటీగా పెట్టి ఒకకోటి రూపాయల వరకూ భరిస్తాం

మం.

ప్రభుత్వం దాన్ని రెసిడెన్షియల్ యూనివర్శిటీగా చేసి, ఆ విధంగా ఆంధ్రజాతిని ముందుకు తీసుక పోకూడదా ? ఇలా ఆంధ్రులను చీల్చుచూ పే మిమ్ములను ఆంధ్రజతి నమ్మడానికి వీలు లేకుండా ఉంది. ఆంధ్ర యూనివర్శిటీకి తిరపతి యూనివర్శిటీ కాంప్లిమెంటరీగా ఉంటుందని చెప్తున్నారు. కాని రెండూ అఫిలియేటింగు యూనివర్శిటీలుగా వుంటుటవలన, రెండూ విద్యార్థులకు పరీక్షలు నడుపవలసి వచ్చును. ఆవిధంగా కాంప్లిమెంటరీ కాదని తేలుతుంది. ఒకే పనిని రెండు యూనివర్శిటీలు చేసినట్లు అవుతుంది. అట్లాకాకుండా పని విభజన అనే సూత్రాన్ని అవలంబించి ఆంధ్రాయూనివర్శిటీవారు కొంతపనితిరుపతి యూనివర్శిటీవారు కొంతపని ఎందుకుపంచుకోకూడదు? ఈ పని విభజన సూత్రాన్ని మనం అనుసరిస్తే బాగుంటుంది. అందుచేత తిరుపతి యూనివర్శిటీని రెసిడెన్షియల్ యూనివర్శిటీగా చేస్తే బాగుంటుంది వాల్తేరులో యూనివర్శిటీ పెడితే రాయలసీమ వారికి దూరం అవుతుందని చెపుతున్నారు. వాల్తేరులో హైకోర్టు పెట్టాలని మీరంతా ఓటు చేసినప్పుడు ఆ దినం ఇది దూరం అని తెలియలేదా ? ఇప్పుడు దూరం అయిందా ? హైకోర్టు వాల్తేరులో పెడితే చాలా మారంగా ఉంటుందని మేము వాదిస్తే, రాయలసీమలోని కాంగ్రెసు శాసనసభ్యులందరూ కలిసి వాల్తేరు తీర్మానానికి ఓటు చేయలేదా ? అని శ్రీ వరదాచారిగార్ని అడుగుతున్నాను. ఆంధ్రజాతి ఐక్యత విచ్ఛిన్నం కాకూడదని చెప్తున్నాను. తిరుపతి యూనివర్శిటీని రెసిడెన్షియల్ యూనివర్శిటీగా ఆంధ్రయూనివర్శిటీని అఫిలియేటింగుగా పెడితే కుడిచెయ్యి, ఎడమచెయ్యి కలిసి పనిచేసినట్టుంటుందని చెప్పుచున్నా. ఇప్పుడు మీరు అఫిలియేటింగ్ యూనివర్శిటీ అని పేరు పెట్టి దానికి ఖర్చుపెట్టే డబ్బునే టెక్నికల్ కాలేజీలకు ఉపయోగించాలని చెప్తున్నాను. రాయలసీమలో టెక్నికల్ కాలేజీలు పెట్టవలసిన అవసరంవుంది. ఉదాహరణకు మదనపల్లెలో మెడికల్ కాలేజీ పెట్టాలి. అచ్చట సీతోష్ణస్థితి చాలా బాగుంటుంది. అచ్చట ఎన్నో ఆసుపత్రులున్నవి. ట్యూబర్క్లోసిస్ హాస్పిటల్స్ రెండు ఉన్నాయి. శీతోష్ణస్థితి బాగున్న ఆ ప్రదేశంలో ఒక మెడికల్ కాలేజీ పెట్టి ఒక పెద్ద హాస్పిటల్ కట్టడానికి మీరు ప్రయత్నం చేస్తే ఎందుకు బాగుండదని నేను అడుగుతున్నాను. ఆ విధంగా కాకుండా ఊరికే తిరుపతికి ఒక బోర్డు తగిలించి దాన్నే రెసిడెన్షియల్ అని, అఫిలియేటింగ్ అని, రిసెర్చియూనివర్శిటీ అనిచెపితే రాయలసీమలో ఉన్నటువంటి ప్రజలను మీరు మభ్యపెట్టలేరని చెప్తున్నాను. కడపలో ఒక [illegible] కర్నూలులో ఒక అగ్రికల్చరల్ కాలే

పెట్టడానికి వీలుంది, ఇదేమీ కాకుండా తిరుపతిలో ఒక బోర్డును తగిలిస్తున్నాం అని చెప్పి అచ్చట బలమైన విద్యాశాఖలు, సైన్సుకోర్సులు టెక్నికల్ కాలేజీలు పెట్టకుండా, బోర్డును మాత్రం దానం చేస్తే రాయల సీమలో మోసపోవు వారెవ్వరూ వుండరు. అందువల్ల తిరిగి నేను మనవి చేసుకొనేదేమిటంటే, తిరుపతిని Residential University గా చేసి studentsకు scholar ships, అనగా Government Scholar ships విరివిగా యిచ్చి విద్యార్థులకు బాగా చదువుకొనే దానికి అవకాశాలు కల్పించితే ఆ విద్యార్థులంతా సంతోషించుతారు. అచ్చట విద్యార్థులకు చదువుకొనే దానికి సమస్త సౌకర్యములు కల్పించాలి. లేకుంటే ధనికుల పిల్లలకే యూనివర్శిటి చదువు లభ్యమౌతుంది గాని బీద విద్యార్థులకు కాదు. ఇక సెనేటు సభ్యత్వాన్ని గురించి చూస్తాం. ఇక్కడ ఐదు వేల రూపాయలు కట్టితే యావజ్జీవ సభ్యత్వం, పది వేలు కట్టితే 3 సంవత్సరాలు, మూడు వేలు కట్టితే సంవత్సర సభ్యత్వమని బిల్లులో పెట్టారు. ఈ విధంగా University ని స్థాపించినట్లైతే డబ్బున్న వారు యూనివర్శిటీను కొనవచ్చు, దానిపై అధికారం చెలాయించవచ్చు. డబ్బు ఎక్కువగా ఖర్చుపెట్టి అక్కడ ఉండే Vice Chancellor ని Registar ను జేబులో వేసుకొని వారి యిష్టం వచ్చిన రీతిగా ప్రవర్తించవచ్చు, అందుకోసమే యిట్టి క్లాజులను బిల్లులో పెట్టారని భావిస్తున్నా. అసలు ఈ University కూడా ప్రజాస్వామిక పద్ధతి ప్రకారము, సాగించాలి. అంతేకాని డబ్బున్న వారి స్వాధీనం చేయకూడదు.

అసలు ఈ రాయలసీమలో యూనివర్సిటీ బలపడాలంటే ప్రాథమిక వున్నత విద్యాలయాలు చక్కగా నిర్వహింప బడాలి. కాని అచ్చట ప్రాథమిక విద్యావిధానం, దగ్గర్నుంచి కూడా అధ్వాన్న స్థితిలో వున్నది. University విద్యకు అసలు ప్రాథమిక విద్యా విధానం, ఉన్నత విద్యావిధానం చాలా బాగా ఉండాలి. అప్పుడే University విద్యావిధానం సక్రమంగా జరుగుతుంది. రాయలసీమ మొత్తంమీద 4 జిల్లాలలోను ప్రాథమిక పాఠశాలలు జైళ్ళకన్న అధ్వాన్నంగా వున్నవి. వున్నకొద్ది హైస్కూళ్ళను కూడా ప్రభుత్వం మూసి వేస్తున్నది. ఈ మధ్యన ఆంధ్ర గవర్నమెంటువారు నియమించిన Elementary Education Committee అధ్యక్షులు సభ్యులు ఆ ప్రాంతములకు వచ్చినప్పుడు కొన్ని ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. ఆ స్కూళ్ళు చూడడానికి అసలు జైళ్ళలాగున ఉన్నాయట, వాటికి గోడలు సరిగా ండా, పైన కప్పులు లేకుండా, కుర్చీలు కాని, బెంచీలు కాని ఏమీ

లేకుండా ఉన్నాయట. వాటినిచూస్తే నిజంగా జైళ్ళులాగా వున్నాయట. అసలు ఆ స్కూళ్ళే అలాగుంటే అందులో చెప్పే చదువు ఏవిధంగా ఉంటుందో ఆలోచించ వలసివుంది. అంతేకాదు హైస్కూళ్ళు కూడా ఏమీ బాగుగాలేవు. తిరుపతి University బలపడాలంటె పైమరామ్మత్తు వెంటనే జరగాలి. University చదువుకు అసలు ప్రాథమిక విద్య, ఉన్నత విద్య University విద్యకు పునాది వంటివి. అంతేకాని నాలుగు బిరుదుల తోటి University పెడుతున్నామని బోర్డుపెట్టి ప్రకటించినంతమాత్రాన ఏమీ ప్రయోజనంలేదు. వివిధ విద్యాశాఖలు, సైన్సుకోర్సులు, టెక్నికల్‌కోర్సులు స్థాపించకుండా ఒట్టి బోర్డుతో మాత్రం సంతృప్తి పరచలేరు. తిరుపతిలో రెసిడెన్షియల్ యూనివర్సిటీని యీ విధముగా బలీయముగా స్థాపించి హెచ్చుగా scholarships యిచ్చిహాస్టలులో కనీసం కొందరికైనా వుచిత భోజనం పెట్టి తగు సౌకర్యాలు కల్పించాలని మనవి చేస్తున్నా. బీద విద్యార్థులకు యిట్టి సౌకర్యాలు కలుగజేయక పోతే వారు యూనివర్సిటీ విద్యను అభ్యసించుటకు అవకాశం లేకుండా పోయి కేవలం ధనవంతుల పిల్లలు, ఏ కోటిరెడ్డిగారి పిల్లలో సంజీవరెడ్డిగారి పిల్లలో చదువు కోవడానికి మాత్రమే అవకాశం ఉంటుందని మనవి చేస్తున్నాను.

Sri M. R. APPARAO.—అధ్యక్షా! మానవులకు జ్ఞానం చాలా అవసరమని మనకు అందరకు తెలిసినదే. ఆ జ్ఞానమును సంపాదించటానికి మన విశ్వవిద్యాలయములు తోడ్పడతాయి. ప్రజల్లో రేగుతూండే అజ్ఞానాన్ని పోగొట్టేందుకు మానవజాతికి కొంత జ్ఞానం కల్గించడానికి ఈ విశ్వ విద్యాలయాలు తోడ్పడతాయి. ఈ జ్ఞానానికి మానవ స్వాతంత్ర్యము, ఆలోచనాశక్తి అవసరం. ఈ రెండూ లేకపోతే మానవునికి జ్ఞానం కల్గటానికి భంగం కలుగుతుంది. మానవ స్వాతంత్ర్యం ఆలోచనా శక్తి కల్గించ డానికి, విద్య నేర్చుకొన డానికి విద్య తోడ్పడుతుంది. అందుచేత ఈ విశ్వవిద్యాలయాలను స్థాపించ వలసిన అవసరం ఉన్నది. ఈ తిరుపతి Sri Venkateswara University ని స్థాపించడం విషయంలో అందరు సభ్యులు అనేక విషయములు చెప్పారు. నేనుమాత్రం ఇంతవరకూ యెవరూ చెప్పని విషయములు చాలా ముఖ్యమైన విషయములు చెప్తున్నాను. ఇప్పుడు University ను స్థాపించడంవల్ల మానవ జాతికి ఆలోచనా శక్తి

విజ్ఞానాభివృద్ధి, శాస్త్ర పరిశోధనచేసి నిపుణులను తయారు చేసుకొనుటకు వీలుంటుంది. ఇపుడు ఇంగ్లండ్‌లోను, అమెరికాలోను, research ఎక్కువైపోయి science లో పరిశోధనలు బాగా ముందుకు పోయి అచ్చట ఉన్న శాస్త్రజ్ఞులు Atomic energy ని కనిపెట్టి దానితో Atom Bomb Hygdrogen Bomb లను కనిపెట్టారు. వాటిని కేవలం మానవజాతిని నాశనం చేయుటానికే ఉపయోగిస్తున్నారు. సాధారణంగా ఏమైనా పరిశోధనలు చేసి కొత్త విషయాలను కనిపెట్టారంటే వాటిని మానవజాతి నాశనానికే కాక మానవజాతి శ్రేయస్సు కుపయోగపడేటట్లు చూడాలి. విశ్వ విద్యాలయం ద్వారా మానవుడు మానసిక స్వాతంత్ర్యము, ఆలోచనాశక్తి విజ్ఞానం సంపాదించాలి. అంతేకాని ఈ విశ్వ విద్యాలయములో నేర్చుకొనే శాస్త్రం, research కూడా విజ్ఞానము యివ్వడానికి మాత్రమే గాని, మానవ జాతియొక్క నాశనమునకు మాత్రం దారి తీసేవిగా ఉండకూడదు.

విశ్వవిద్యాలయములోఉన్న శాస్త్రిములు రిసెర్చిలు విజ్ఞానమునకు, మానవజాతి శ్రేయస్సుకు, ఉపయోగపడేవిగానే ఉండాలి. తిరుపతి తిరుమల విశ్వవిద్యాలయంలో పూర్వ సాంప్రదాయం ప్రకారం కొన్ని సంస్కృత పాఠశాలలు, ఆగమము, వేదము మొదలైన విషయాలను చెప్పడానికి ఏర్పాటు చేస్తామని ఉన్నది. అవికూడా పెట్టినట్లైతే మన విశ్వవిద్యాలయము చాలా ముఖ్యమైనదిగా భారత దేశంలోకల్లా ఈ subjects చెప్పేవిగా ఉండి చాలా ప్రాముఖ్యంలోనికి రాగలదు. అసలు ఈ విశ్వవిద్యాలయం తిరుపతిలో Residential గా ఉంచాలా affiliating గా ఉంచాలా అన్నదే యిపుడు సమస్యగాఉంది. యూనివర్శిటీలగురించి Bruce Truscot అనే అతను ఒక పుస్తకం వ్రాశాడు. దానిలో యూనివర్శిటీ అన్నది Residential గానే ఉంటే విద్యార్థులు చదువుకోడానికి reseach పరిశోధనలు చేసుకోడానికి వీలుగావుంటుందని వ్రాశాడు. అసలు విశ్వవిద్యాలయం అనేది Residential గానే ఉండాలి. ఇలా అసలు Oxford University Cambridge University లు Residential గా మాత్రమే ఉంటున్నాయి. అందువల్ల అందులో చదువుకొనే విద్యార్థులు చాలా విజ్ఞానం సంపాదించడానికి అవకాశం ఉంటోంది, అచ్చటివలెనే తిరుపతిలోకూడా ఈ విధంగా ఒక University ఏర్పాటుచేసి, అక్కడ పూర్వ సంప్రదాయములు సంస్కృతభాష వేదం, మొదలైనటువంటి విద్యలను, ప్రకృతికి సంబంధించినవిద్యా విజ్ఞానం మొదలైన విష

యము ను భోధించాలి. విద్య కేవలం మానవుడికి స్వాతంత్ర్యం, విజ్ఞానం, యివ్వడానికి తోడ్పడాలి. అంతేకాని Atom శక్తి మొదలైనటువంటి విజ్ఞానాన్ని యిచ్చి మానవజాతి నాశనానికే తోడ్పడకుండా మానవ స్వాతంత్ర్యానికి తోడ్పడే విజ్ఞానాన్నిచ్చే విద్యావిధానాన్ని ఏర్పాటు చేసే అట్టి విశ్వవిద్యాలయాన్ని స్థాపించాలని కోరుతున్నాను. ఈ Atom Power వల్ల దానికి సంబంధించిన విజ్ఞానాన్ని మానవ శ్రేయస్సుకు తోడ్పడేదిగా ఉండేటట్లుచూస్తే మంచిది. అందువల్ల ఈ మానవజాతి నాశనానికి తోడ్పడే ఈ విధమైన శాస్త్రములను కాక మానవజాతి శ్రేయస్సుకు ఉపయోగపడే విజ్ఞానాన్ని బోధించే టటు వంటి సబ్జక్టులను ఇందులో ప్రవేశపెట్టాలని కోరుతున్నాను. ఇప్పుడు residential (నివాసయోగ్య) విశ్వవిద్యాలయం కావాలా అను బంధ సంస్థ కావాలా అన్న విషయంలో ప్రభుత్వవర్గం వారికి సదుద్దేశం కలదనీ, రాయలసీమను విడకొట్టడానికి దుర్దేశంతో చేయలేదని నా నమ్మకం. పూర్వచరిత్ర ఆలోచించినట్లయితే కొన్ని రాష్ట్రాలలో 2, 3 affiliated residential universities వుండవచ్చు, ఆంధ్ర దేశంలో Residential Universities కొరతవున్నది. యిదివరకు చెప్పిన Oxford, Cambridge University లు చాలా ప్రఖ్యాతి చెందినవి. 1836 సంవత్సరంలో London University మొదలు పెట్టబడినది. అదే పద్ధతిని Madras Unviversity start చేశారు. Affiliated University క్రొత్తది. పూర్వంనుంచీలేదు. నన్నడిగితే ప్రతికళాశాల Residential University కావాలంటాను. అయితే అందుకు కావలసిన డబ్బులేదు. హాస్టల్సు కావాలి. Residential University లో విద్యార్థులు వుపాధ్యాయులు కలిసి వున్నందువల్ల వుపాధ్యాయుల ఆదర్శమువల్ల అనుభవజ్ఞులు కావచ్చు. కేవలం చదువే కావలసివస్తే రాత్రులందు యింటిదగ్గర చదివి pass కావచ్చు, అందుచేత నేను మనవి చేసేది యేమిటంటే Residential University వల్ల మనకు చాలా లాభాలున్నాయి.

ఆంధ్ర దేశ చరిత్రలో రాయలసీమ వారికీ కోస్తా ప్రాంతాలవారికీ విభేదాలు ఏర్పడినవి. ఈ విభేదాలు కొంతవరకు పోగొట్టడానికి తిరుపతి యూనివర్శిటీని కేవలం నివాసయోగ్య విశ్వవిద్యాలయంగా చేయాలి. వరదాచారిగారు దూరం అంటారు. అనుబంధ కళాశాలలో చదువుచున్న విద్యార్థులు యూనివర్శిటీకి పోనక్కర లేదు. ఆంధ్రయూనివర్సిటీకి affiliated అయిన కల్లూరు కళాశాల విద్యార్థులు ఆంధ్ర యూనివర్శిటీకి పోతున్నారా?

4 సంవత్సరములైన తరువాత Convocation కు డబ్బుంటే వస్తారు. లేక పోతే in absentia degrees యిస్తారు. యూనివర్సిటీ విషయంలో Capital, High Court మాదిరిగా దూరంతో నిమిత్తంలేదు. అందుచేత దూరం అనేది ఒక అభ్యంతరంకాదు. తరువాత యిప్పుడు మనం అక్కడ ఎటువంటి విశ్వవిద్యాలయం స్థాపించాలి అన్నదానికి ప్రభుత్వం చెప్పిన ఏర్పాటులు యీ విధంగా వున్నాయి - Arts specialise చేయాలని Sciences లో basic courses లో Honours వరకు పెట్టాలి. రిసెర్చి విషయంలో చాలా డబ్బు ఖర్చుపెట్టాల్సివస్తుంది. కొన్ని కొన్ని instruments విదేశాలనుంచి తెప్పించాల్సి వస్తుంది. భారత దేశంలో ఏ ఒక్క యూనివర్సిటీ భరించలేదు. ఆంధ్రాయూనివర్సిటీలో సముద్రం దగ్గరిగా వున్న కారణంచేత సముద్రశాస్త్రం అనేది పెట్టి భారత ప్రభుత్వం దేశంలోని students అందరను ఆంధ్రాయూనివర్సిటికి పంపేటట్లు ఏర్పాటుచేశారు. అలాగే బెనారసు విశ్వవిద్యాలయంలో కొన్ని కొత్తకోర్సులున్నవి. డబ్బులేనప్పుడు ఒక్కొక్క యూనివర్సిటీ ఒక్కొక్క subject లో specialize చేయాలి. అందుచేత వెంకటేశ్వర విశ్వవిద్యాలయం రిసెర్చి ఎక్కువగా చేస్తుందని విద్యామంత్రిగారు చెప్పినది హర్షించదగిన విషయం. క్రొత్తగా Indology అనే scheme ప్రవేశపెడతారని చెప్పారు. Max Muller ప్రొఫెసరుగారు దీన్నిగురించి పూర్తి పరిశోధన చేశారు. Indology scheme C. R. Reddy గారు తయారుచేసి చాలకాలం అయినప్పటికి ఆచరణలోనికి రాలేదు. తిరుపతి విశ్వవిద్యాలయంలో ఆ స్కీము ప్రవేశపెట్టడంవల్ల ఆంధ్రదేశంలోనే కాక, భారత దేశంలోనే కాక, ప్రపంచమంతటా తిరుపతి యూనివర్సిటీకి ప్రఖ్యాతి వస్తుంది. విద్యార్థులు వస్తారు. వెంకటేశ్వర యూనివర్సిటీలో యిటువంటి సంస్కారం కల departement లు పెట్టవలసిన అవసరంవున్నది. తరువాత యింకా చిన్న విషయాలు అనేకం వున్నవి. కమిటీ వేస్తున్నారు. కనుక ఎక్కువ మాట్లాడ నవసరంలేదు. ఇంకో అభ్యంతరం ఒకటి ముఖ్యంగా చెబుతున్నారు, అదేమిటంటే రెసిడెన్షియలు యూనివర్సిటీ కంటె రెసిడెన్షియలు, అఫిలియేటెడు యూనివర్సిటీకి ఖర్చు ఎక్కువ అవుతుందన్నారు. అది సరైన కారణం కాదు. యూనివర్సిటీకి income వచ్చేది exemption feesవల్లా, examination fees వల్లా. ఆంధ్రా యూనివర్సిటీకి యిప్పుడు 8 లక్షలు రూపాయలు వస్తుందనుకుంటాను. అందులో రాయలసీమ రాయలసీమ విద్యాలయానికి యివ్వవచ్చు. దానికి అభ్యంతరం వుండదనుకుంటాను. మీరందరూ సమగ్రంగా ఆలోచిస్తా

రని నమ్ముతాను. కాని చీలికలు పెట్టడానికి ప్రభుత్వాని వుద్దేశం కాదని నాకు బాగా తెలుసును. విద్యామంత్రిగారు కూడా యీ విషయం ఒప్పుకుంటారని గట్టిగా ముమ్మాటికీ చెప్పగలను. సమగ్రంగా చర్చించడానికే సెలెక్టుకమిటీకి వేస్తున్నారని నా నమ్మకం. అందుచేత వారికి సభ్యులందరూ సహాయంచేయవలసినదిగా కోరుతున్నాను.

Sri V. SRI KRISHNA :— అధ్యక్షా! యీ బిల్లు ప్రతిపాదించి నప్పుడు దీనిని ప్రజాభిప్రాయం తెలుసుకోడానికి circulate చేయాలనే సవరణ పెట్టడంలో వుద్దేశ్యం ఏదోరకంగా యీ బిల్లును సెలెక్టుకమిటీకి పంపడం ఆలస్యంచేయడానికిమాత్రంకాదు. సెలెక్టు కమిటీకి పంపే ముందు సభ్యుల అభిప్రాయం తెలుసుకోవాలి. అందుకు అవకాశం వుండాలి. దాని దృష్ట్యానే యీలాంటి సూచన చేయడంజరిగింది. రాయలసీమ విద్యార్థుల సౌకర్యార్థం ఒక యూనివర్సిటీ వుండాలనే ఆంధ్రుల చిరకాలవాంఛ. యీ యూనివర్సిటీ బిల్లుద్వారా నేటికి ఫలించిందని నా అభిప్రాయము. అయితే దీంట్లో వచ్చినటువంటి మొదటి విషయం యేమిటంటే రాయలసీమలో విద్యాభివృద్ధి కాక్షించే ప్రణాళికను, ఇంతవరకు వారనుభవించే అసౌకర్యములు తొలగించి వసతులు కల్పించే విధంగా దీనిని రూపొందించడం వనం చేయాల్సినపని. కాని యింతవరకు వున్న అసౌకర్యము ఏమిటి? ఆంధ్ర దేశమునకు కేంద్రంలో అన్ని ప్రాంతములవారికీ అందుబాటులో వుండకుండా ఎక్కడో ఒక మూల విశ్వవిద్యాలయం వుండినకారణంచేత రాయలసీమ విద్యార్థులలో ఎక్కువ ధనంలేనివారికి చదివే అవకాశం లేకపోయింది. చాల ధనం ఖర్చుపెట్టవలసివచ్చినది. ఆంధ్రవిశ్వవిద్యాలయముకంటే మద్రాసులోనే ఎక్కువ సంఖ్యలో రాయలసీమ విద్యార్థులుండటం జరుగుతూవచ్చింది. యుద్ధకాలంలో గుంటూరుకు విశ్వవిద్యాలయం మార్చినప్పుడు మాత్రమే రాయలసీమ విద్యార్థులు అధికసంఖ్యలో వచ్చారు. తిరిగి వాల్తేరుకు మార్చినతరువాత క్రమంగా తగ్గారు. ఈ కారణంగానే రాయలసీమ విద్యార్థులు ప్రత్యేక విశ్వవిద్యాలయం కోసం ఆందోళనచేస్తూ వచ్చారు. మద్రాసు యూనివర్సిటి క్రింద వున్నప్పటికీ ప్రత్యేకంగా ఆంధ్రలో రాయలసీమవారికి అందుబాటులోవుండే ఒక యూనివర్సిటీకోసం ఆందోళన చేశారు. తిరుపతి దేవస్థానం ధనసహాయం చేస్తానని చెప్పడంచేత యీ తిరుపతి యూనివర్సిటీ సాధ్యమైనది. దీనిని residential University గా రూపొందించాలి. ఆంధ్రాయూనివర్సిటీలో affiliating

నట్లయితే వరదాచారిగారు మాటంబవుతుంది 500 వందల మైళ్ళ పైగా దూరం అన్న వాదం తీసుకువచ్చారు. రాజధాని ప్రజలందరకు సంబంధించినది. రాజధానికి అనేకమంది నిత్యం వస్తూ పోతూ వుండాలి. దాని విషయంలో Permanent capitalకు మాత్రం దూరంగావున్న స్థలంకు విశాఖకు వోటు వేశారుగాని విశ్వవిద్యాలయము విషయం వచ్చేటప్పటికి 5 వందల మైళ్ళ వాదం క్రొత్తగా తీసుకువచ్చి 'పంచపాండవులు మంచం కోళ్ళ' సిద్ధాంతంలో దిగారు. వారు మా sincerety of purpose ను శంకించేముందు వారు ఆత్మశోధన చేసుకుంటే బాగుంటుంది.

విశ్వవిద్యాలయాలకు కొన్ని standards వున్నాయి. భారత దేశ విశ్వవిద్యాలయాలలో ఒక status గడించాలని ఆంధ్రా యూనివర్సిటీ అధికార్లు, ఆంధ్ర దేశంలోని విద్యావేత్తలు చాలా ప్రయత్నాలు చేసి కొంతవరకూ కృతకృత్యులయ్యారు ఇక్కడున్న students కూడా కష్టపడి అట్టి పేరు సంపాదించుటకు కృషిచేశారు. ఇప్పటికీ కృషిచేస్తూనేయున్నారు, ఇప్పటికి ఒక స్థాయికి వచ్చారు. ఇప్పుడు మన యూనివర్సిటీ ప్రథమశ్రేణికి రాకపోయినా కొంతపేరు తెచ్చుకోగలిగింది. ఈ ప్రయత్నాలు జరుగుచున్నప్పుడు రెండు affiliaiting university లు పెట్టి తెలుగు ప్రాంతాన్ని చీల్చి రెండు ప్రాంతాలయొక్క status తగ్గించుటకు ప్రయత్నం జరుగుతోంది. ఇక ఆంధ్రరాష్ట్రం మొత్తానికి నష్టం కల్గించడమే కాక ప్రత్యేకం రాయలసీమకు కూడా నష్టం కల్గించే విషయం. భారత దేశంలో మన యూనివర్సిటీ ప్రతిష్ట పెంపొందించుటకు ప్రయత్నం చేయాలిగాని ఈ లాంటి ప్రయత్నం చేయకూడదని నా వాదన. ఈనాడు ఇంతకాలంగా ఉన్న ఆంధ్రాయూనివర్సిటీకి లేనిస్థిరత్వం క్రొత్తగా ఏర్పడిన తిరుపతి యూనివర్సిటీకి రావాలంటే రెండు సంవత్సరాలలో వస్తుందనుకోవడం పొరపాటు. Affiliating University గా ఉండడం అవసరమా అంటే, అది ఆంధ్ర దేశంలో అనవసరమైన భేదాభిప్రాయాలకు దురభిమానాలకు దారితీస్తుంది. అప్పారావుగారు మంత్రివర్గ ఉద్దేశ్యం ఇది కాదని చెప్పారు గాని, అట్టి ఫలితం కల్గుతుందని మాత్రం అంగీకరించరు. అప్పుడే నెల్లూరు విషయంలో ప్రారంభమైంది. అక్కడుండే కాలేజీలు ఆంధ్రా యూనివర్సిటిలో వుంచాలా, తిరుపతి యూనివర్సిటీలో చేర్చాలా అనే విషయంలో వాదోపవాదాలు జరిగాయి. రాయలసీమ ప్రాంతీయులకు శాసనసభ్యులనుండి ప్రాతినిధ్యం ఇచ్చి constitution లో నూతనతలు తీసుకువచ్చారు. ఇది తెలుగు దేశాన్ని శాశ్వతంగా విభజించే

ప్రయత్నంగాని వేరుకాదు. దీనివల్ల ఎప్పటికైనా అపకారమేగాని, ఉపకారం జరగదు. ఈ ప్రాంతీయ దురభిమానాలు రేకెత్తించి ఆంధ్ర దేశాన్ని చీల్చే ప్రయత్నం చేయకుండా, ఆర్థిక సహాయం చేయాలంటే తిరుపతి యూనివర్శిటీ రెసిడెన్షియల్ యూనివర్శిటీగా అభివృద్ధిపరచి ఆంధ్రజాతి ఐక్యత చెడకుండా రాయలసీమ విద్యార్థులకు అసౌకర్యం తొలగించి సౌకర్యాలు కల్గించుటకు అవకాశం ఉంది. మరొక విషయం ఏమంటే రాయలసీమ విద్యార్థులకు post graduate courses లేవు. Technical college లు లేవు. మదరాసుకుగాని, ఇతర ప్రాంతాలకు గాని వెళ్ళవలసి వస్తోంది. అనంతపురంలోగాని, కడపలోగాని ఈ కాలేజీలు లేవు. అట్టి సౌకర్యాలు కల్గించడం లేకుండా ఈ దురభిమానాలు పెంచే పద్ధతిలో విభజనకు దారితీస్తాయని అప్పారావుగారు భయం వెల్లడించారు. రాయలసీమ విద్యార్థులకు తప్పకుండా సౌకర్యాలు కల్గించాలి అని నా అభిప్రాయం. తిరుపతి యూనివర్శిటీ affiliating university కాకుండా రెసిడెన్షియల్ యూనివర్శిటీగా అభివృద్ధి చేస్తే బాగుంటుంది. అందుకు అవసరమైన మొత్తాన్ని, మొత్తం విద్యాభివృద్ధికి ఖర్చు పెట్టదలచిన అదనపు మొత్తాలను ఇతర అనవసర దుబారా ఖర్చులు తగ్గించేందుకు ప్రయత్నిస్తే ప్రతిపక్షం బలపరచటంలో ఎప్పుడూ వెనకాడదని ఖచ్చితంగా చెబుతున్నాను. ఈ చట్టంలో కొన్ని clauses వున్నాయి. ఈ యూనివర్శిటీ administration ప్రజాస్వామిక పద్ధతులలో నడిస్తే బాగుంటుంది. కాని ఒక మిత్రుడు తెలియజేసినట్లు డబ్బు ఇచ్చిన వారిని life long members గా చేయడం డబ్బు ఇచ్చి యూనివర్శిటీని చేతులలో పెట్టుకొనేవారికి ఒప్పచెప్పడం అవుతుంది. రు. 2000 విరాళానికి 1 సం. సభ్యత్వం వుంటుంది. ఒక లక్ష ఖర్చుపెట్టి యూనివర్శిటీ అంతా గుప్పిటలో పెట్టుకోవచ్చును. విద్యావిషయంలో ప్రత్యేక కృషి చేసేవారికి సభ్యత్వం యిచ్చే విషయము Senate కు వదలిపెడితే బాగుంటుంది. డబ్బు కట్టినంతమాత్రంచేత ప్రజాస్వామికానికి వ్యతిరేకంగా సభ్యుల్ని చేస్తే education field లో పేరు గలవారికి స్థానం లేకుండా పోయి, డబ్బు చేతులలోకి విద్య పోతుంది. అలాంటి clauses వున్నప్పుడు Select Committee లో దాన్ని సవరించి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు కూడా ఏ సంవత్సరానికా సంవత్సరం ప్రాతినిధ్యం కల్గునట్లు చేయటం ధర్మం. అనవసరమైన కొన్ని Post లు అవసరం లేవు. Chancellor, Pro-chancellor, Vice chancellor ఇన్ని

స్థానాలు అనవసరం. ఒకే స్థానం చాలు. గవర్నరుచేత నామినేటు చేయబడిన వ్యక్తి ఉన్నతాధికారంలోకి వచ్చేటట్లు కాకుండా elective post గా chancellor post చేసి ఖర్చు తగ్గించుటకు ఆలోచించాలి. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ప్రాతినిధ్యం యిస్తే విద్య అభివృద్ధికి మంచి వాతావరణానికి అవకాశం కలిగించినవాళ్ళం అవుతాం. అట్టి సవరణలు సెలక్టు కమిటీలో తీసుకురావాలని నా అభిప్రాయం Finance విషయం వచ్చేటప్పటికి అప్పారావుగారు వివరాలు చెప్పారు. తిరుపతి affiliating university కి వచ్చే డబ్బు పరిమితమైనది. రెసిడెన్షియల్ యూనివర్శిటీవల్ల ధనం కొరత వుంటే సహాయం చేయుటకు ఎవ్వరూ అడ్డం రారని కమ్యూనిస్టు పార్టీ తరఫున హామీ ఇస్తున్నాను. తిరుపతి యూనివర్శిటీ అభివృద్ధి చేయుటకు సహాయపడుటకు కమ్యూనిస్టు పార్టీ వెనుకాడదు. కమ్యూనిస్టు పార్టీ బడ్జెటులో దుబారా ఖర్చు తగ్గించి ఐనా తోడ్పడడానికి కృషి చేస్తుంది.

Mr. SPEAKER —The House will now adjourned and meet again at 9 a.m. to-morrow, 13th May, 1954.

The House then adjourned.